అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి
1
ఆదివారం 04 జూన్ 2023

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-డిండి

డిండి మండల కేంద్రంలోని చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన గుడికి మల్లమ్మ కుటుంబానికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం శనివారం అందచేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పున్న దినేష్, శ్రీనివాసగౌడ్, ఎటి. క్రిష్ణ, నూకం వెంకటేశ్, బల్మూరి సైదులు, పాలం శ్రీను, పులిజాల రమేష్, కటికర్ల లింగమయ్య, అవుట మల్లేశ్, గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ఉష్ణోగ్రతలు

	గరిష్ట	కనిష్ట
నల్లగొండ	43.5	24.4
సూర్యాపేట	43.8	36.1
యాదాద్రిభువనగిరి	43.7	32.1

సీఎం కేసీఆర్ రైతుబాంధవుడు

- తెలంగాణ వచ్చాక పండుగగా వ్యవసాయం
- విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



నవతెలంగాణ-సూర్యాపేటరూరల్

ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుబాంధవుడని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అభివర్ణించారు.రైతు బాంధవుడనైందునే వ్యవసాయానికి పెట్టుబడి సాయంగా సాలినా ఎకరాకు 10 వేల రూపాయలు అందిస్తున్నారఅన్నరు.తెలంగాా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా సూర్యాపేట మండలపరిధిలోని యండ్లపల్లి గ్రామంలో మూసి ఆయాకట్టు రైతాంగం భారీ ఎత్తున రైతు దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు.కలెక్టర్ వెంకట్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి జగదీశ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఎండ్ల పల్లి,సోలిపేట,రామాపురం, రామచంద్రాపురం, హనుమాన్‌నాయక్‌తండా నుండి భారీ ఎత్తున రైతులు పాల్గొన్నారు.ఎడ్లబండ్ల ప్రదర్శన,ట్రాక్టర్ల ప్రదర్శనతో పాటు కోలాటం, భజన,బృందాలతో ర్యాలీ నిర్వహించారు.మంత్రి స్వయంగా ఎడ్లబండి తోలుకుంటూ రైతుదినోత్సవం వేడుకలలో పాల్గొనడడం ప్రత్యేకఆకర్షణగా నిలిచింది.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డకే దండగ అనుకున్న వ్యవసాయం పండుగగా మారిందన్నారు.అందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న విప్లవాత్మకమైన నిర్ణయాలే దోహదపడ్డాయని కొనియాడారు. గడిచిన తొమ్మిదేళ్ల వ్యవధిలో ఒక్క సూర్యాపేట జిల్లాలో వ్యవసాయం మీద ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.4.50 లక్షల కోట్లు అని వెల్లడించారు. మూడు లక్షల ఎకరాల సాగు నుండి 6 లక్షలా 18 వేల ఎకరాలకు సాగు పెరిగిందన్నారు.అది ముమ్మాటికీ ముఖ్యమంత్రి కేసీఆర్ మహిమనేనన్నారు.2014 కు పూర్వం కేవలం 2 లక్షలా 5 వేలా463 ఎకరాలకు మాత్రమే సాగు నీరు పారిందన్నారు.తెలంగాణా ఆవిర్భావం అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలతో 5 లక్షల 82 వేల 464 ఎకరాలకు గోదవరి జలాలు పారుతున్నాయన్నారు.ధాన్యం దిగుబడి లోను 2014 కు పూర్వంతో పోలిస్తే మూడింతలు పెరిగిందని ఆయన చెప్పారు.2014 కు పూర్వం 4 లక్షల 43 వేల 876 మెట్రిక్ టన్నుల దిగుబడిగా నమోదు చేసుకోగా 2014 తరువాత అదే దిగుబడి 12 లక్షల 27 వేల 145 మెట్రిక్ టన్నులకు పెరగడమే కోరి తెచ్చుకున్న తెలంగాణా రాష్ట్రంలో తొమ్మిదేళ్ల ప్రగతి అని ఆయన తెలిపారు. చరిత్రలోనే ముందెన్నడూ లేని పద్ధతిలో వ్యవసాయానికి పెట్టుబడి సాయం అందించిన చరిత్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని కితాబిచ్చారు. సాలినా ఎకరాకు 10 వేల రూపాయలను పెట్టుబడి సాయంగా అందిస్తున్న విషయాన్ని ఆయన గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవోలు రవీందర్‌రెడ్డి, జెడ్పీటీసీ జీడిభిక్షం, జెడ్పీ సీఈఓ సురేష్‌కుమార్, డీఏఓ రామారావునాయక్, యండ్లపల్లి సర్పంచ్ దండు సుగుణమ్మ, ఎంపీటీసీ కుంట్ల సరిత, రైతు సమన్వయ సమితి జిల్లాఅధ్యక్షులు మాలి కవిత అనంతరెడ్డి, రైతు సమన్వయ సమితి మండలఅధ్యక్షులు కక్కిరేణి నాగయ్యగౌడ్,వైస్‌ఎంపీపీ రామస్వామి,శ్రీనివాస్‌నాయుడు, తహసీల్దార్ వెంకన్న, ఎంపీడీఓ శ్రీనివాసరావు,ఏఓ జానిమియా, ఏఈఓ లక్ష్మీచైతన్య, ఎంఈఓ శైలజ, మదర్ డెయిరీ డైరెక్టర్ సురేందర్‌రెడ్డి, నాయకులు సుదర్శన్‌రెడ్డి, ఉయ్యాల రవిమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఉడికిపోతున్న ఉమ్మడి జిల్లా

- రాష్ట్రంలోనే గరిష్టంగా ఉష్ణోగ్రతల నమోదు
- జాగ్రత్తగా ఉండాలంటున్న నిపుణులు



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లాలో సూర్యుడు నిప్పులు చేరుగుతున్నాడు. సూర్యతాపంతో ఉమ్మడి నల్లగొండ జిల్లా మండిపోతుంది. ఓ పక్క ఉక్క పోత..మరో పక్క ఎండ వేడిమికి ఉమ్మడి జిల్లా ఉడికిపోతుంది. శుక్ర, శనివారాలలో భానుడు భగవగా మండిపోయాడు. నల్లగొండ, సూర్యపేట జిల్లాలో రాష్ట్రంలోనే గరిష్టంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నల్లగొండ జిల్లా దామరచర్లలో శుక్రవారం అత్యధికంగా 46.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయి రాష్ట్రంలోనే అధిక ఉష్ణోగ్రత నమోదైన ప్రాంతంగా మొదటి స్థానంలో ఉంది. ఈ ఏడాది వరుసగా ప్రతిరోజు అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. సాధారణ కాలంలో పగటిపూట నమోదయ్యే గరిష్ట ఉష్ణోగ్రత నేడు కనిష్ట ఉష్ణోగ్రతగా నమోదవుతుంది. గాలిలో తేమశాతం సరిపడలేక ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. బయటకు రావాలంటేనే జంకుతున్నారు. నల్లగొండ జిల్లాలో ప్రధానమైన కూడల్లు నిర్మానుషంగా మారుతున్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రకాశం బజార్, ఎన్జిటి మార్కెట్, ఎల్ పి టి మార్కెట్, వీటి కాలనీ ప్రాంతాలు జనాలు లేక వెలవెల పోతున్నాయి. ఎండ వేడిమి తట్టుకోలేక జనాలు ఉదయం, సాయంత్రం పూటనే బయటకు వెళ్తున్నారు. ఎంత అత్యవసర పరిస్థితి నెలకొన్న బయటికి వెళ్లే సాహసం మాత్రం చేయడం లేదు.

ప్రతిరోజు ప్రమాదకరంగానే...

గత వారం రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు జిల్లా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. గతంలో ఎన్నడు లేని విధంగా ఈసారి ఉష్ణోగ్రతలు అత్యధికంగా నమోదవుతున్నాయని పేర్కొంటున్నారు. జిల్లాలోని దామరచర్ల, కేతపల్లి, నిడమనూరు మండలాల్లో ఉష్ణోగ్రతలు రెడ్ మార్కులో ఉంటూ ప్రమాద హెచ్చరికను సూచిస్తున్నాయి. శరీరానికి కావలసిన ద్రవపదార్థాలను అందిస్తూ అత్యవసరమైతేనే బయటికి వెళ్లాలని మరికొన్ని రోజులు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

రెండు రోజులుగా నమోదవుతున్న ఉష్ణోగ్రతలు...

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో గత రెండు రోజులుగా నమోదు అవుతున్న ఉష్ణోగ్రతలు ఈ విధంగా ఉన్నాయి. శుక్రవారం నల్లగొండ జిల్లా దామరచర్ల మండలంలో రాష్ట్రంలోనే అత్యధికంగా గరిష్ట ఉష్ణోగ్రత 46.8, కేతపల్లి లో 45.2 నిడమనూరులో 44.9 గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సూర్యాపేట జిల్లాలో చివ్వెంలలో 45.3, హుజూర్నగర్‌లో 45.0, మఠంపల్లిలో 45 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదయింది. శనివారం నల్లగొండ జిల్లా దామరచర్ల లో 45.8 కేతేపల్లిలో 45.1 నిడమనూరులో 45.0 గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



- రాష్ట్ర చీఫ్ సెక్రెటరీశాంతి కుమారి

నవతెలంగాణ -భూదాన్‌పోచంపల్లి

దేశానికి అన్నం పెట్టే రైతును దేశంలో ఆదర్శంగా చూడాలని లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చిందని రాష్ట్రచీఫ్ సెక్రెటరీ శాంతకుమారి అన్నారు. సాగునీరు అందించే వ్యవసాయ రంగాన్ని మరింత అభివృద్ధిలోకి తీసుకురావడంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో కృషి చేశారన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవం కార్యక్రమాన్ని పోచంపల్లి రైతు వేదిక జలాలుపూర్ గ్రామంలో వ్యవసాయ శాఖ , పంచాయతీరాజ్ శాఖల అనుబంధంతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ వ్యవసాయ రంగం 35ఏండల క్రితం రైతులెలా ఉన్నారో 10 ఏండ్ల క్రితం ఎలా ఉన్నారో, రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతు సంక్షేమానికి పెద్దపీట వేసి ప్రాజెక్టులు ,చెరువులు, కాలువల ద్వారా సాగునీరు రైతులు ఎలా ఉన్నారో తేడా వివరించారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయాన్ని మరింత అభివృద్ధి చేసిందన్నారు. పోచంపల్లి మండలం వ్యవసాయ పారిశ్రామిక ప్రాంతంగా ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. 30 ఏండ్ల క్రితం ఈ ప్రాంతంలో పనిచేసినప్పుడు ఈ ప్రాంతంపూర్తిగా బీడు భూములుగా ఉన్న ప్రాంతంవ్యవసాయం చేసేవాళ్లు సాగునీరు లేక బీడ భూములుగానే మిగిలిపోయాన్నారు. నేడుసాగునీరు చెరువులు కాలువల ద్వారా వేలాది ఎకరాలు వ్యవసాయం సాగులోకి రావడంతో లలోఆనంద ఉత్సవాలు కనిపిస్తున్నాయన్నారు. రైతుల సంక్షేమం కోసం రాష్ట్రంలో 2601ఒక రైతు వేదికలను తెలంగాణ ప్రభుత్వం నిర్మించిందన్నారు. రైతులు సమావేశం ఏర్పాటు చేసుకొని పంటపై చర్చించుకోవడం కోసం రైతు వేదికలను నిర్మించింఆన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ పమేలాసపతి , అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, డీసీపీ శ్రీ రాజేష్ చంద్ర , జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ , జిల్లా పంచాయతీ అధికారి సునంద,ఎంపీపీ శ్రీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి , జెడ్పీటీసీ పుష్పలత మల్లారెడ్డి , జలాలుపూర్ సర్పంచ్ రజితా మల్లారెడ్డి, ,మున్సిపల్ చైర్ పర్సన్ విజయలక్ష్మి , కందాడి సుధాకర్ రెడ్డి ,వైస్ ఎంపీపీ పాక.వెంకటేష్‌రైతుబంధు సమితి జిల్లా నెంబర్ శ్రీనివాస్ రెడ్డి , మండల్ కోఆర్డినేటర్ శ్రీ రావుల శేఖర్ రెడ్డి పిఏసిఎస్ చైర్మెన్ కనద భూపాల్ రెడ్డి , పోచంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బాత్ క లింగస్వామి ,

పారిశ్రామిక రంగం ద్వారా మరింత అభివృద్ధి

- ఆటో నగర్ కోసం ప్రభుత్వ భూమి పరిశీలన
- కలెక్టర్ వెంకట్రావ్



నవతెలంగాణ సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలోని ఆటోనగర్ ఏర్పాటు కోసం అనుకూలమైన ప్రభుత్వ భూములను పరిశీలిస్తున్నామని కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ అన్నారు. శనివారం చివ్వెంల మండలంలోని ఇమాంపేటలో ఉన్న సర్వే నెంబర్ 146 లో గల ప్రభుత్వ భూములను అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్, అలాగే టీఎంఐఐసీ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా శరవేగంగా అభివృద్ధి చెందుతున్నందున పారిశ్రామిక రంగాన్ని కూడా మరింత అభివృద్ధి చేసేలా ప్రభుత్వ భూములను పరిశీలన చేస్తున్నట్లు పేర్కొన్నారు.ఆటోనగర్ ఏర్పాటుకు నీటివనరులు, భూముల అనుకూలత సంబంధిత అధికారుల ద్వారా తెలుసుకున్నారు. అలాగే ఆటో నగర్ ఏర్పాటు కోసం అనుకూలమైన భూముల వివరాలను అందచేయాలని ఆదేశించారు.జిల్లాలో రైతుల అభ్యున్నతికి వారి సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు కలెక్టర్ అన్నారు.శనివారం రైతు దినోత్సవ వేడుకల్లో భాగం బాలెంల రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో వరి సాగు గణనీయంగా పెరిగిందని , రైతులు ఆయిల్ ఫామ్ పంటలపై ఎక్కువ దృష్టి సారించాలన్నారు. రైతు అభ్యున్నతికి అలాగే సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామని రైతుబంధు, రైతుబీమా, సబ్సిడీపై ఎరువులు, విత్తనాలు అందిస్తున్నామన్నారు.యువ రైతులను ప్రోత్సహిస్తున్నామని, అలాగే రైతు వేదికల ద్వారా పంట సాగువిధానంలో రైతులకు మెళకువలతో పాటు ప్రత్యేక తర్ఫీదు అందిస్తున్నామన్నారు.రెండు పంటలకు సమృద్ధిగా సాగు నీరు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి, తహసీల్దార్ వెంకన్న, సర్వే అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కిశోర్‌కుమార్ మాదిగలకు క్షమాపణ చెప్పాలి

- ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ

నవతెలంగాణ-తిరుమలగిరి

మాదిగలను అసభ్య పదాలతో దూషించిన తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ మాదిగలతో పాటు మాదిగా ఉపకులాలకు అఖిలపక్ష కమిటీ నాయకులకు వెంటనే భేషరతుగా క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. శనివారం తిరుమలగిరి మున్సిపల్‌కేంద్రంలోని వంగాపెల్లి నర్సయ్య ఫంక్షన్‌హాల్‌లో జరిగిన అఖిలపక్ష కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇటీవల తిరుమలగిరి మండలంలో జరిగిన దళితబంధు అవకతవకలపై ఆందోళన చేసిన



ఎమ్మార్పీఎస్, బీజేపీ,కాంగ్రెస్, సీపీఐ(ఎం) వైఎస్ఆర్‌టీపీ, బహుజన సమాజ్ పార్టీ నాయకులను నా కొడుకులు అని దూషించిన ఎమ్మెల్యే గాదరి తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా గాదరి తన వ్యాఖ్యలను వెనక్కు తీసుకోని పక్షంలో మాదిగలపై, మాది ఉప కులాలపై ఎంత కుట్ర ఉన్నదో అర్థమవుతుందన్నారు.ఈ విషయమై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఈ ఎన్నికల్లో తుంగతుర్తి నుండి టికెట్ కేటాయించొద్దని విజ్ఞప్తి చేస్తామన్నారు.తుంగతుర్తి నియోజకవర్గంలో అన్ని రాజకీయ పార్టీలు, మాదిగ సామాజిక వర్గానికి చెందిన వారికే టికెట్ ఇవ్వాలని కోరారు.మాదిగల ఓట్లతో గెలిచిన గాదరి కిషోర్ కుమార్ అక్కసుతో కావాలనే సామాజికవర్గంతో మల్లెపాక సాయిబాబా, పాల్వాయి నాగేష్,అడ్వకేట్ పత్రేపాటియుగంధర్ పై దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు.తాను తుంగతుర్తి నియోజకవర్గంలో త్వరలో ఐదు రోజులు పర్యటించి అన్ని మండల కమిటీలతో సమన్వయ కమిటీలను ఏర్పరిచి భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎన్నికల్లో గాదరి కిషోర్ కుమార్‌కు తగిన గుణపాఠం చెప్పక తప్పదని హెచ్చించారు.ఈ సమావేశంలో ఎమ్మెస్పీ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కందుకూరి సోమన్న, వైఎస్సార్‌టీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి ఏపూరి సోమన్న, బీజేపీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జి కడియం రామచంద్రయ్య,ఎస్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు కందుకూరి అంబేద్కర్, వీరేష్, కందుకూరి విశ్వేశ్వర్, సీపీఐ(ఎం) నాయకులు కడెం లింగయ్య ఎంసీపీఐ నాయకులు నలుగురు రమేష్,కందుకూరి శ్రీను, బొజ్జ సైదులు, కడియం సోమన్న, వేల్పుల బంగారి, మల్లెపాక సాయిబాబా, పరమేశ్వర్, సీపీయూఎస్ఐ నాయకులు కె.సోమేష్ తదితరులు పాల్గొన్నారు.

విత్తనాలు అధిక రేట్లకమ్మితే కఠిన చర్యలు

- నవతెలంగాణ కథనానికి స్పందన



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఇటీవల నవతెలంగాణలో ప్రచురితమైన 'ఫర్టిలైజర్ షాప్‌ల నిలువుదోపిడి' అనే కథనానికి అధికారులు స్పందించారు. ఫర్టిలైజర్ షాప్ నిర్వాకులు రైతులకు నకిలీ పత్తి విత్తనాలు అమ్మిన, పత్తి విత్తనాలను బ్లాక్లో అధిక రేట్లకు విక్రయించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై వీరబాబు, మండల వ్యవసాయ అధికారి వెంకన్న అన్నారు. శనివారం పట్టణంలోని ఉన్నటువంటి పలు ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులకు స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. షాప్ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ కలిగి ఉండాలని నకిలీ విత్తనాలను అమ్మిన, విత్తనాలను అధికరేట్లకు విక్రయించిన, లూజు విత్తనాలను అమ్మిన, విత్తన ఎరువులకు సంబంధించిన వివరాలను బ్లాక్ బోర్డ్ పై ప్రతిరోజు రాయాలని, కొనుగోలు చేసిన రైతులకు బిల్ రిసీట్లను ఇవ్వాలని షాప్‌లోని స్టాక్ బోర్డ్‌ను రైతులకు కనిపించేలా పెట్టాలన్నారు. రైతులు ఎవరు కూడా ఇతరుల మాయమాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు నియమ నిబంధనలను పాటించకుంటే చట్టం ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఫర్టిలైజర్ షాప్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

రాజినేని లక్ష్మణ్‌రావు మృతి బాధాకరం

- ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

నవతెలంగాణ-డిండి

డిండి మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజినేని వెంకటేశ్వర్‌రావు తండ్రి రాజినేని లక్ష్మణ్ రావు మృతి బాధాకరం అని ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం డిండి మండలం టీ.గౌరరాం గ్రామంలో లక్ష్మణ్ రావు దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్ర పటానికి మాల వేసి నివాళులర్పించారు. ఆయన వెంట ఎంపీపీ మాధవరం సునీతజనార్ధన్ రావు, డిండి పిఏసిఎస్ చైర్మన్ మాధవరం శ్రీనివాస్ రావు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, తవక్లాపురం పిఏసిఎస్ అధ్యక్షులు తూం నాగార్జునరెడ్డి, అవిరినేని గోపాల్ రావు, బురన్ తదితరులు పాల్గొన్నారు.



సాగర్‌ను సందర్శించిన ఒరిస్సా హైకోర్టు జడ్జి ఆర్‌కే.పట్నాయక్

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్‌ను శనివారం ఒరిస్సా హైకోర్టు జడ్జి ఆర్‌కే. పట్నాయక్ సందర్శించారు. నాగార్జునసాగర్ విజయవిహార్ చేరుకున్న వీరికి నిడమనూరు కోర్టు జడ్జి స్వప్న, డీటీ రంగారెడ్డి, స్థానిక ఎస్సై సురేష్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. అనంతరం ఒరిస్సా హైకోర్టు జడ్జి పట్నాయక్ లాంచీలో నాగార్జునకొండ, తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన బుద్ధవనం, నాగార్జున సాగర్ డ్యామ్‌ను సందర్శించారు. వీరితో పాటు టూరిస్ట్ గైడ్ సత్యనారాయణ, కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
2
ఆదివారం 04 జూన్ 2023



ప్రభుత్వ బడులను బలోపేతం చేయాలి

● ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ



ప్రభుత్వ బడులను బలోపేతం చేయవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. ఈనెల 3 వ తేదీ నుండి 17వ తేదీ వరకు ప్రభుత్వం నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా శనివారం నల్లగొండ పాతబస్తీ మాధవనగర్ జేబీఎస్ హైస్కూల్‌లో కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం కార్పొరేట్ విద్యను అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎంఈఓ కత్తుల అరుంధతి, ప్రధానోపాధ్యాయులు డీ. ధర్మానాయక్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రెగ్యులరైజేషన్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకుల మానవహారం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



తెలంగాణ వ్యాప్తంగా వివిధ విశ్వవిద్యాలయాల్లో కాంట్రాక్టు ప్రాతిపదికన పనిచేస్తున్న అధ్యాపకుల సర్వీసులను రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళనలో భాగంగా మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకులు శనివారం మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతినిధులు మాట్లాడుతూ యూజీసీ నిబంధనల ప్రకారం అన్ని అర్హతలు కలిగి ఉండి గత దశాబ్దానికిపైగా కాంట్రాక్టు ప్రాతిపదిక పనిచేస్తున్న తమ సేవలను గుర్తించి జూనియర్ కళాశాలలు, డిగ్రీ అధ్యాపకుల రెగ్యులరైజేషన్ తరహాలో తమను రెగ్యులరైజేషన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రతినిధులతో సంప్రదింపులు జరుపుతూనే ప్రభుత్వం, ఇతర భాగస్వాముల దృష్టికి తీసుకెళ్లే ప్రక్రియలో భాగంగా రోజు వివిధ రూపాల్లో ప్రజాస్వామిక అభ్యర్థనలు, నిరసనలు తెలియజేయునట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డాక్టర్ లక్ష్మల్ల మధు, డాక్టర్ కక్ర అమరేందర్, డాక్టర్ చారి, డాక్టర్ చిలుకూరి రమేష్, డాక్టర్ మధుసూదన్‌రెడ్డి, డాక్టర్ రామచంద్రుడు, డాక్టర్ ఆంజనేయులు, ఆదిరెడ్డి, డాక్టర్ జీ.పండరయ్య, డాక్టర్ శ్రీధర్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

9న రెండవ విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం



నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 9న నకిరేకల్‌లో రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తెలిపారు. శనివారం గొర్రెల మేకల కార్పొరేషన్ చైర్మెన్ దూదిమెట్ల బాలరాజు, ఓఎస్‌డి కళ్యాణ్ కుమార్, జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, వెటర్నరీ డైరెక్టర్ రామచందర్‌తో కలిసి పట్టణంలోని మినీ స్టేడియంలో స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి మంత్రులు జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో నిర్మించిన మోడల్ వైకుంఠధామాన్ని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డితో కలిసి పరిశీలించారు. వారి వెంట జడ్పీటీసీ మాద ధనలక్ష్మి నగేష్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

కల్లు సుగుణమ్మ ప్రథమ వర్ధంతిని జయప్రదం చేయండి

నవతెలంగాణ-నకిరేకల్

సీపీఐ(ఎం) నాయకురాలు కల్లు సుగుణమ్మ ప్రథమ వర్ధంతి ఈనెల 5వ తేదీన మెయిన్ సెంటర్‌లో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆమె కుటుంబ సభ్యుల సహకారంతో నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకటగౌడ్, వంట పాక వెంకటేశ్వర్లు తెలిపారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ సుగుణమ్మ జీవితాంతం సీపీఐ(ఎం) ఉద్యమాలలో చురుకుగా పాల్గొంటూ ఈ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేశారని పేర్కొన్నారు. మహిళల హక్కుల సాధన కోసం పాటుపడేవారని తెలిపారు. ఎంపీటీసీగా, ఇన్‌చార్జి ఎంపీపీగా బాధ్యతలు నిర్వర్తించారని పేర్కొన్నారు. ఈ వర్ధంతి సభకు సీపీఐ(ఎం) నాయకులు కార్యకర్తలు మహిళా సంఘాల ప్రతినిధులు పాల్గొనాలని కోరారు.

11న కవి సమ్మేళనం

● 7 లోగా పేర్లు నమోదు చేసుకోవాలి ● డీపీఆర్ఓ శ్రీనివాస్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు,జూన్ 11 న సాహిత్య దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయి కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులు జూన్ 7 లోగా కవితలు పంపి పేర్లు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఘనంగా నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని తెలంగాణ అస్థిత్వం-తెలంగాణ సాధించిన ప్రగతి అనే అంశం మీద ఈనెల 11 సాయంత్రం 4 గంటలకు జిల్లా స్థాయిలో కవి సమ్మేళనం నిర్వహించనున్నట్లు తెలిపారు. కవితలు 15 వరుసలకు మించకుండా, సమయం మూడు నిమిషాలు మించకుండా కవితా పఠనం చేయాలని పేర్కొన్నారు. కవితా పఠనం చేసిన కవులందరిని శాలువా, జ్ఞాపికతో ఘనంగా సన్మానించనున్నట్లు తెలిపారు. సమ్మేళనంలో పాల్గొనే కవులు సమన్వయకర్తలు చిలుముల బాల్ రెడ్డి సెల్ 9848242933, బండారు శంకర్ సెల్ 9573089453 ను సంప్రదించి తమ పేరు నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. కవి సమ్మేళనంలో పాల్గొనే కవులను ఎంపిక కమిటీ ఎంపిక చేస్తుందని తెలిపారు.

కార్పొరేట్ కళాశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

విద్యా సంవత్సరం 2023లో గత మార్చి నెలలో పదవ తరగతి ఉత్తీర్ణులై జిపిఏ 7 కు పైగా సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాల కోసం ఈనెల 11 లోగా దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సల్మా భాను శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. telanganaepass. cgg. gov. in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

బావను హత్య చేసిన బామ్మర్ది

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



భూవివాదంతో సొంత బావను బామ్మర్ది హత్య చేసిన సంఘటన శనివారం నల్లగొండ జిల్లా పీఏపల్లి మండలంలోని అంగడిపేట స్టేజి వద్ద జరిగింది. ఎస్సై ఏ.రంజిత్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... గుర్రంపొడు మండలంలోని మోసంగి గ్రామానికి చెందిన మెడసనమెట్ల సాయన్న కుమార్తె పారిజాతను నాగర్ కర్నూల్ జిల్లా పదర మండలంలోని మారడుగు గ్రామానికి చెందిన సౌటా నిరంజన్ కుమారుడైన సౌటా ఆంజనేయుల(35)కు కొన్నేండ్ల క్రితం వివాహం జరిపించారు. ఆ సమయంలో పసుపు కుంకుమల కింద కొంత భూమిని సౌటా ఆంజనేయులు-పారిజాత దంపతులకు ఇచ్చారు. సౌటా ఆంజనేయులు-పారిజాత దంపతులు హైదరాబాదులో నివాసమంటున్నారు. బావ పెయింటర్ పని వేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అంగడిపేటలో నివాసం ఉంటూ ట్రాక్టర్ నడుపుతూ జీవనం సాగిస్తున్న బామ్మర్ది మిడసనమెట్ల వెంకటయ్య ఇంటికి నాలుగు రోజుల క్రితం వచ్చాడు. శుక్రవారం రాత్రి బావ బామ్మర్దుల మధ్య భూ విషయంలో తగాదా జరిగింది. ఇంట్లో ఉన్న సుత్తితో బావ పై దాడి చేసి చంపేసి మతదేహాన్ని గోనె సంచిలో చుట్టి అంగడిపేట శివారు ప్రాంతంలోని కాలువలో పడవేశాడు. అనంతరం నిందితుడు పోలీస్ స్టేషన్‌కు వచ్చి లొంగిపోయాడు. మతదేహాన్ని దేవరకొండ డిఎస్పి నాగేశ్వరరావు, మల్లేపల్లి సిఐ శ్రీనివాస్,ఎస్సై వీరబాబు పరిశీలించారు.. మతదేహాన్ని పంచనామా కోసం దేవరకొండ ప్రభుత్వాసుపత్రికి పంపించారు. మతునికి భార్య ఇద్దరు మగ పిల్లలు ఉన్నారు. మతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

విద్యుద్ఘాతంతో ఎద్దు మృత్యువాత

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కావటి శ్రీను అనే రైతుకు సంబంధించిన ఎద్దు శనివారం గోమాత ట్రాన్స్‌ఫార్మర్ దగ్గర మేత మేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందినది. వేల రూపాయల ఖరీదు కలిగిన ఎద్దు మృతి చెందడంతో రైతు కుటుంబం కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకుంటున్నారు.

అనుమతి లేకుంటే చర్యలు

నవతెలంగాణ-నల్లగొండకలెక్టరేట్

అనుమతి లేని అనాథ శరణాలయాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ పిడి కేవీ. కృష్ణవేణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలల న్యాయ చట్టాలు 2015 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల, బాలికలకు ఆశ్రమం కల్పిస్తున్న అనాథ శరణాలయాలు విధిగా ఐసిడిఎస్ నుండి రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొంది ఉండాలని తెలిపారు. ఇప్పటివరకు రిజిస్ట్రేషన్ చేసుకొని వారు ఉంటే వెంటనే రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు 08682293929 సంప్రదించాలని పేర్కొన్నారు.

రైతు బంధు, రైతు బీమాలు దేశానికే ఆదర్శం

● శాసన మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి



చిట్యాల

నవతెలంగాణ-చిట్యాల

రైతు బంధు, రైతు బీమాలు దేశానికే ఆదర్శమని తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి తెలిపారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం సందర్భంగా చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలోని రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవం కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు స్థానిక రైతులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాల్లో తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయ రంగం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగుకు ప్రోత్సాహం అందిస్తున్నదని, ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్ లకు భారీ సబ్సిడీని సర్కార్ అందిస్తుందని అన్నారు. అలాగే ఉదయ సముద్రం బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టులను అతి త్వరలోనే ప్రారంభోత్సవం చేయడం జరుగుతుందని ధీమా వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వాన్ని బలపర్చాలని సూచించారు. అనంతరం గుత్తా సుఖేందర్ రెడ్డి తానే స్వయంగా రైతులందరికీ భోజనాలు వడ్డించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ జేడీఏ సుచరిత, ఏఈ గిరిబాబు ,ఏ.ఈ. ఓ వికాస్ ,ఉరుమడ్ల గ్రామ సర్పంచ్ కంచర్ల శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటీసి సుంకరి ధనమ్మ



కేతపల్లి

యాదగిరి, ఎంపిటిసి సత్యం ,మరియు తాళ్ల వెల్లంల ,వెంబావి, నేరేడ , గ్రామ సర్పంచ్ లు,రైతు సమన్వయ సమితి అధ్యక్షులు, బి ఆర్ యస్ పార్టీ నాయకులు,గుత్తా యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

రైతును రాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం

ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

కేతపల్లి : రైతును రాజును చేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం భీమారం గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవలలో భాగంగా భీమారం గ్రామంలో రైతు దినోత్సవం రైతు వేదికలో ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి పదంలో ముందుకు దూసుకుపోతుందని చెప్పారు. రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతు బీమా వంటి అమూల్యమైన పథకాలను అమలుపరిచి దేశంలోనే ఆదర్శవంతమైన రాష్ట్రంగా నిలిచిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముందుగా భీమారం గ్రామ నడిబొడ్డు నుండి ఒక ఊరేగింపుగా కోలాటలతో రైతువేదిక వరకు రైతులు ప్రదర్శనగా వచ్చారు. తర్వాత తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి వ్యవసాయశాఖలో వచ్చిన మార్పుల గురించి వ్యవసాయ అధికారులు తెలియజేశారు. రైతుబంధు, రైతుభీమా తదితర పథకాల ద్వారా రైతులు పొందిన ప్రయోజనాలను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బీ.పురుషోత్తం, ఏఈఓ ఉమేష్, జీఆర్‌బీఎస్ భీమారం, కొప్పోలు సభ్యులు,



నార్కట్‌పల్లి

తుంగతుర్తి, భీమారం, కోప్పోల్ సర్పంచ్‌లు కొండ సరిత, బడుగుల శ్రీనివాస్ యాదవ్, చింతామల్ల అశ్విని, సింగిల్ విండో వైస్ చైర్మన్ జి .సుధీర్‌రెడ్డి పలువురు రైతు ప్రతినిధులు పాల్గొన్నారు.

వ్యవసాయ రంగంలో గణనీయ పురోబివృద్ధి

రైతు దినోత్సవంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నల్లగొండ కలెక్టరేట్ : తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయ రంగంలో రాష్ట్రం,జిల్లా గణనీయమైన పురోభివృద్ధి సాధించినట్లు నల్గొండ శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాల నేపథ్యంలో శనివారం రైతు వేదికల్లో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయరంగంలో చేసిన అభివృద్ధిని, సాధించిన ప్రగతిని ఆయా గ్రామాల్లోని రైతులకు వివరించారు. వ్యవసాయ శాఖ ముద్రించిన మన తెలంగాణ దేశానికి అన్నపూర్ణ.. పంటలను నెల ముందస్తుగా సాగు చేద్దాం అనే ప్రచార కరపత్రాలను రైతులకు పంపిణీ చేశారు.ఉత్తమ రైతులకు అవార్డులు, మరణించిన రైతు కుటుంబాలకు రైతు భీమా చెక్కులు అందజేశారు. తిప్పర్తి మండలం తిప్పర్తి క్లస్టర్ రైతు వేదికలో శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ కృష్ణారెడ్డి పాల్గొని జిల్లా రైతులను ఉద్దేశించి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ముందుగా గ్రామ సెంటర్ నుండి రైతు వేదిక వద్దకు ట్రాక్టర్‌లతో రైతులు శాసన సభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ టీ.వినయ్ క్రిష్ణారెడ్డిలు ర్యాలీగా చేరుకున్నారు. రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు తర్వాత పరిస్థితులు గమనిస్తే అభివృద్ధి అర్థం అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా నూతన పద్ధతులు అవలంబించిన ఆదర్శ రైతులు 5 గురు వల్లపురెడ్డి దశరథ రెడ్డి(తిప్పర్తి), వల్లపురెడ్డి మధుకర్‌రెడ్డి(తిప్పర్తి),మేరెడ్డి యాదగిరిరెడ్డి(గడ్డి కొండారం), మారుపాక కొండయ్య(మర్రి గూడ), జంకటి సామెల్ (తిప్పర్తి) లను సన్మానం చేశారు. రైతు భీమా,రైతు బంధు లబ్ది దారులు మాట్లాడారు. జడ్పీ ఫ్లోర్ లీడర్ పాశం రామ్‌రెడ్డి, తిప్పర్తి గ్రామ



తిప్పర్తిలో..

సర్పంచ్ రొట్టెల రమేష్,వ్యవసాయ శాఖ ఏడీలు హుస్సేన్ బాబు, శ్రావణ్,వ్యవసాయ అధికారి సన్నీ రాజ్, పిఆర్ డీఈ నాగయ్య, మండల పార్టీ అధ్యక్షుడు పాల్ రెడ్డి రవీందర్ రెడ్డి, రైతుబంధు సమితి జిల్లా సభ్యురాలు వనపర్తి జ్యోతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందుల రేణుక, సర్పంచులు ఎర్ర మాద కవిత , భాస్కర్ రెడ్డి, పోకల సతీష్ తదితరులు పాల్గొన్నారు. రైతు సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, నిర్మించిన సాగునీటి ప్రాజెక్టులు, క్లస్టర్ పరిధిలో సాధించిన విజయాలను తెలుపుతూ వ్యవసాయ అధికారులు ప్రదర్శించిన ఫ్లెక్సీలు రైతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కరపత్రాలు రైతులను ఆలోచింపజేశాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యవసాయ శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలను ఓపిగ్గా విన్నారు. వేడుకల్లో క్లస్టర్ పరిధిలోని రైతు క్లస్టర్ పరిధి రైతు వేదిక లోని ఆదర్శ రైతులను ఆయిల్ ఫామ్ సాగు చేసే చేస్తున్న పలు రైతులను ప్రజాప్రతినిధులు అధికారులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమం చివరలో ప్రతి క్లస్టర్ పరిధిలో ప్రజాప్రతినిధులు ,అధికారులు, రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు.

నకిరేకల్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రైతు దినోత్సవాన్ని శనివారం మండలంలోని పాలెం, నకిరేకల్, చందుపట్ల గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాలెం క్లస్టర్, చందుపట్ల క్లస్టర్‌లో నిర్మించిన రైతు వేదిక భవనాలను స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. తొలుత మహిళలు బోనాలు, రైతులు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించి ఎమ్మెల్యేకు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటుచేసిన సభలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి, జడ్పీటీసీ మాద ధనలక్ష్మీ, పిఎసిఎస్ చైర్మన్ పల్‌రెడ్డి మహేందర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, ఎంపీపీ బచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, వైస్ ఎంపీపీ గొర్ల సరిత వీరయ్య, ఏడీఏ శ్రీధర్‌రెడ్డి, ఏవో మల్లేష్, సర్పంచులు, ఎంపీటీసీలు, రైతులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : ఉమ్మడి రాష్ట్రంలో దండుగ అని అనుకున్న వ్యవసాయాన్ని నేడు తెలంగాణలో వ్యవసాయం పండుగ.. గా మార్చిన ఘనత సీఎం కేసీఆర్ ప్రభుత్వం కు దక్కిందని జడ్పీ చైర్మన్ బండా



నకిరేకల్

నరేందర్ రెడ్డి పేర్కొన్నారు శనివారం తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మండలంలో ఉన్న ఐదు క్లస్టర్లలో రైతు దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన ఎడ్లబండ్లు, టాక్టర్లతో ఆయా గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించారు. రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నార్కట్‌పల్లి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. నెమ్మని అక్కనపల్లి, అమ్మనబోలు రైతు వేదికలలో పాల్గొని మాట్లాడారు. ఈ దశాబ్ది ఉత్సవా



దామరచర్లలో..

వేడుకల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్‌రెడ్డి ఎల్లారెడ్డి గూడ రైతు వేదికలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండల రైతు బంధు సమితి అధ్యక్షులు యానాల అశోక్‌రెడ్డి స్థానిక సింగల్ విండో చైర్మన్ కసిరెడ్డి మధుసూదన్‌రెడ్డి ఎల్లారెడ్డిగూడెం సింగిల్ విండో చైర్మన్ రేగట్టే నారాయణరెడ్డి, మండల వ్యవసాయ అధికారి వై.గిరిప్రసాద్ ఐదు రైతు వేదికలలో ప్రత్యేక అధికారులుగా నార్కట్ పల్లి లో జిల్లా మత్స్యశాఖ అధికారి వెంకయ్య, ఎల్లారెడ్డి గూడంలో స్థానిక తాసిల్దార్ పులి సైదులుగౌడ్, నెమ్మానిలో స్థానిక ఎంపీడీవో గుండగోని యాదగిరి గౌడ్, అక్కెనపల్లి స్థానిక ఎంపీ ఓ సత్యనారాయణ, అమ్మనబోల్ స్థానిక ఏపిఎం దూది మెట్ల శ్రీనివాస్ వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండి లియాకత్ అలీ, విజయలక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి,, ఝాన్సీ, శిరీష లతోపాటు సర్పంచులు ఎంపీటీసీలు పాల్గొన్నారు.

గులాబీ ప్రభుత్వంలో పండుగల వ్యవసాయం

ఎడ్ల బండి, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ

భారీగా తరలివచ్చిన అన్నదాతలు

ఘనంగా రైతు దినోత్సవం

మిర్యాలగూడ : నాటి ప్రభుత్వాలలో దండగా ఉన్న వ్యవసాయం



మిర్యాలగూడలో..

గులాబీ ప్రభుత్వంలో పండుగల వ్యవసాయంగా మారిందని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా శనివారం మిర్యాలగూడ మండలంలోని ఆయా క్లస్టర్ల పరిధిలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. మిర్యాలగూడ క్లస్టర్ ఆధ్వర్యంలో రైతు దినోత్సవంకు రైతులు భారీగా తరలివచ్చారు. క్యాంపు కార్యాలయం నుండి ఆర్టీసీ బస్టాండు రాజీవ్ చౌక్ మీదుగా ఎంపీడీవో ఆఫీస్‌లోని రైతు వేదిక వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఎడ్లబండను ప్రత్యేకంగా అలంకరించి కాడెద్దులతో ప్రదర్శన చేశారు. డప్పు వాయిద్యాలు కోలాటాల నడుమ భారీ ర్యాలీ సాగింది. అనంతరం రైతు వేదికలో జరిగిన సభలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు మాట్లాడుతూ సాగునీరు లేక ఎడారులుగా వ్యవసాయ భూములు మారాయని పంటలు లేక రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని తెలంగాణ సాధించుకున్నాక రైతన్నల కష్టాలు తీరాయని చెప్పారు. రైతులు అకాల మరణం చెందితే ఆ కుటుంబ వీధిన పడకుండా తక్షణమే రైతు భీమా కింద ఐదు లక్షలు సహాయం అందించి ఆదుకుంటున్నారన్నారు. రైతులు పండించిన పంటను



చండూరులో..

ప్రభుత్వమే కొనుగోలు చేసి అన్నదాతలను ఆదుకుంటుందని నేడు అన్నదాతలు రాజులుగా జీవిస్తున్నారని తెలిపారు. రైతన్నలకు అండగా నిలిచిన కేసీఆర్ ప్రభుత్వానికి కర్షకులు మరోసారి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో చెన్నయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింత రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ తిరు నగర్ భార్గవ్, ఎంపీపీ నూకల సరళ హనుమంతరెడ్డి, ఎంపీడీవో గార్లపాటి జ్యోతిలక్ష్మి, పిఎసిఎస్ చైర్మన్లు బంటు శ్రీనివాస్, సంజీవరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

దామరచర్ల : తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా దామరచర్లలో శనివారం రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదట దామరచర్ల సెంటర్ నుండి రైతు వేదిక వరకు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే భాస్కర్‌రావు, జెడ్పీటీసీ లలిత, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వీర కోటిరెడ్డి, తహశీల్దార్ గణేష్, వ్యవసాయ అధికారి కళ్యాణ్ చక్రవర్తి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



చిట్యాలటౌన్

చిట్యాలటౌన్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల పట్టణంలోని ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు వేదిక వద్ద రైతులను ఉద్దేశించి మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గుత్త అమిత్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, సింగిల్ విండో చైర్మెన్ సుంకరి మల్లేష్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మెన్ కూరెళ్ళ లింగస్వామి ,మేండే సైదులు, వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య, జిట్టా చంద్రకాంత్, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, కోనేటి కృష్ణ, జిట్ట పద్మ బొందయ్య, జగిని బిక్షంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చండూరు : తెలంగాణ వచ్చాక ప్రతి రైతు కుటుంబాలలో రైతుబంధు, రైతు బీమా, 24 గంటలు ఉచిత కరెంటు, సకాలంలో పంట సాయం, రైతుకు గిట్టుబాటు ధర లాంటి పథకాలతో కుటుంబాలలో ఆనందం కనబడుతుందని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం పుల్లెంల గ్రామంలో రైతు వేదికలో, బంగారిగడ్డ, కస్తాల శిరదేవపల్లిలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ద ఉత్సవాల కార్యక్రమంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లులతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కర్నాటి వేంకటేశం ఎంపీపీ పలే కల్యాణి, సింగిల్ విండో చైర్మన్ కోడి సుష్మ వెంకన్న, ఎంపీడీఓ ఏవో మల్లేష్, ధరణి ,గ్రామ సర్పంచ్ పల్లె వెంకటయ్య, బీఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ మరెడ్డి నర్సింహారెడ్డి, బొబ్బిలి శ్రీనివాస్‌రెడ్డి, బొడ్డు సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నిందితులను కఠినంగా శిక్షించాలి

● శోభ రాణి కుటుంబానికి ఐద్వా పరామర్శ

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడలో సుందర్ నగర్‌కు చెందిన దండగల శోభరాణి ఇటీవల అనుమానాస్పదంగా మృతి చెందింది. ఆమె కుటుంబాన్ని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు పోలేబోయిన వరలక్ష్మి శనివారం పరామర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శోభారాణి హత్యకు కారణమైన నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. వైష్ణవి అపార్ట్మెంట్ వాచ్మెన్ శోభన్, అనీల్, కావ్య, కవిత, ప్రశాంతి, స్వప్న, రమేష్ కుమార్‌లపై అనుమానం ఉన్నట్టు కుటుంబ సభ్యులు తెలిపారని చెప్పారు. ఈ కేసుపై విచారణ వేగవంతం చేసి బాధ్యత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకురాలు పద్మ, టూ టౌన్ కార్యదర్శి పాదూరి గోవర్ధన, వన్ టౌన్ సహాయ కార్యదర్శి రావుల సైదమ్మ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ బడిబాట

చిట్యాలటౌన్ : అంగన్వాడి బడిబాట కార్యక్రమం చిట్యాల పట్టణంలో శనివారం నిర్వహించారు. మూడు సంవత్సరాల పైబడిన పిల్లల ఇండ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు స్లీవమ్మా, ఉపాధ్యాయులు బాదం బిక్షపతి వనజ, విజయలక్ష్మి ,చైర్మన్ గోలి భాస్కర్, అంగన్వాడీ టీచర్లు దాడి అరుణ, శోభారాణి, జ్యోతి, కృష్ణవేణి ,పుష్పావతి, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

దశాబ్ది ఉత్సవాల్లో రైతు దినోత్సవం నిర్వహించడం తగదు

నవతెలంగాణ-నకిరేకల్

రైతులను మోసం చేసిన బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాలలో రైతు దినోత్సవాన్ని నిర్వహించడం సమంజసం కాదని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పంట రుణం, మద్దతు ధర, ధరణి పోర్టల్ పేరుతో మోసం చేస్తున్న ప్రభుత్వం నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

నవతెలంగాణ-నల్లగొండ

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన పట్టణంలోని వన్టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న కతాల్గూడకు చెందిన పోలె అంజి (34) ఇటుకలు చేసే పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతని మొదటి భార్య రజిని చనిపోగా పక్కను ఉన్న కొత్తపల్లి గ్రామానికి చెందిన మరో మహిళతో సహజీవనం చేస్తున్నాడు. శుక్రవారం సాయంత్రం పోలె అంజికి అతను సహజీవనం చేస్తున్న మహిళతో మద్యం తాగుడు విషయంలో ఘర్షణ జరిగింది. మనస్థాపానికి గురైన అంజి మద్యం సేవించిన మైకంలో ఆమె నివాసం ఉంటున్న గదిలోకి వెళ్లి డోర్ వేసుకుని ఆమె చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. వీళ్లు అద్దెకు ఉంటున్న యజమాని కోటేశ్వరరావు, ఆ మహిళ బాబాయి అశోక్ తలుపులను పగలగొట్టి చూడగా అప్పటికే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని సోదరుడు పోలె సైదులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రౌతు గోపి తెలిపారు.

లోక్ అదాలత్ కేసులను పరిష్కరించుకోవాలి

నవతెలంగాణ-నల్లగొండ

జాతీయ న్యాయసేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 10 వ తేదిన నల్లగొండ జిల్లా వ్యాప్తంగా అన్ని కోర్టు ప్రాంగణాలలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.నాగరాజు పర్యవేక్షణలో జాతీయ లోక్ అదాలత్‌లు నిర్వహిస్తున్నామని సంస్థ కార్యదర్శి బీ.దీప్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. లోక్ అదాలత్‌లలో సివిల్, రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, మోటారు వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరి కేసులు, చెక్ బౌన్స్ కేసులు, భూ వివాదాలు, వినియోగదారుల కేసులు, ఇతర సివిల్ దావాలు పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని కక్షిదారులందరూ వినియోగించుకొని సమన్యాయం, సత్వర న్యాయాన్ని పొంది తమ సమయాన్ని ఆదా చేసుకోవాలని సూచించారు. ఇరుపక్షాలు సామరస్య వాతావరణంలో అప్పీలుకు తావు లేని తీర్పు, కోర్టు ఫీజు కూడా వాపసు పొందుతారని పేర్కొన్నారు.

అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
3
ఆదివారం 04 జూన్ 2023





రైతులకు జగన్మోహన్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం

- ఎమ్మెల్యేలు సైదిరెడ్డి, మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులకు జగన్మోహన్‌రెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయం ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, హుజూర్‌నగర్ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.శనివారం పట్టణంలోని గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన సంతాపసభలో పాల్గొని వారు ఆయన చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రస్తుత ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డితో కలిసి ఉన్నత చదువులు చదువుకొని అనంతరం రైతులకు సేవ చేయాలనే ఉద్దేశంతో కోదాడలో సింధూర పెస్టిసైడ్స్ స్థాపించి గ్రామీణ ప్రాంత రైతులందరికీ నమ్మకమైన సేవలందిస్తూ ప్రజాదరణ సంపాదించుకున్నారని తెలిపారు.తనదైన సేవాగుణంతో కష్టాల్లో ఉన్న ఎంతోమందికి సహాయ సహకారాలు అందించారని వారి సేవలను కొనియాడారు.వారి అకాలమరణం వారి కుటుంబంతో పాటు సమాజానికి తీరని లోటన్నారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు వేనేపల్లి చందర్‌రావు,ఉత్తమ్‌పద్మావతిరెడ్డి, బీఆర్ఎస్ మాజీ ఇన్‌చార్జి శశిధర్‌రెడ్డి, డీసీసీబీ మాజీ చైర్మెన్ ముత్తవరపు పాండురంగారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ వనపర్తి శిరీష లక్ష్మీనారాయణ,బీజేపీ జిల్లా అధ్యక్షులు బొబ్బ భాగ్యరెడ్డి,సాములశివారెడ్డి, గడ్డంసూర్యరెడ్డి,చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి,ఎంపీపీ చింతకవితరాధారెడ్డి,డాక్టర్ జాస్తిసుబ్బారావు, దేవబత్తిని నాగార్జున, భరత్‌రెడ్డి, కాటంరెడ్డిప్రసాద్‌రెడ్డి, నవీన్‌రెడ్డి, వంగవీటి రామారావు, చిన్నపరెడ్డివారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి

ఈనెల 2 నుండి జరుగుతున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.శుక్రవారం మున్సిపల్ కేంద్రంలోని శుభమస్తు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన నియోజకవర్గస్థాయి దశాబ్ది ఉత్సవాల సన్నాహక కమిటీ సమావేశంలో మంత్రి మాట్లాడారు. తెలంగాణరాష్ట్రం కోసం సీఎం కేసీఆర్ సారథ్యంలో ఉద్యమించి తెలంగాణను సాధించుకొని పదేండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తు న్నారన్నారు. పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి దేశంలోనే నెంబర్‌వన్ స్థాయికి ఎదిగారన్నారు.ఈ ఉత్సవాలను అన్ని గ్రామాల్లో విజయవంతంగా నిర్వహించాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్యే గాదరికిశోర్‌కుమార్, కలెక్టర్ వెంకట్రావు, జెడ్పీ చైర్‌పర్సన్ దీపికాయుగంధర్‌రావు, ఇరిగేషన్ జిల్లా అధికారి నాగేశ్వరరావు, యాదాద్రి భువనగిరి జిల్లా జేసీ శ్రీనివాసరెడ్డి, రైతుబంధు జిల్లా కోఆర్డినేటర్ ఎస్‌ఏ.రజాక్, దశాబ్ది ఉత్సవాల నియోజకవర్గ ఇన్‌చార్జి పీడీ కిరణ్‌కుమార్, సూర్యాపేట డీఎస్పీ నాగభూషణం పాల్గొన్నారు.



దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజాధనం దుర్వినియోగం

నవతెలంగాణ-మద్దిరాల

దశాబ్ది ఉత్సవాల పేరుతో ప్రజల సొమ్మును సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేస్తున్నారని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు ముక్కాల అవిలమల్లుయాదవ్ ఆరోపించారు.శనివారం మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఆరుగాలం కష్టపడి పండించిన పంటను ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో పోసి నెల రోజులవుతున్నా నేటికీ కాంటాలు గాక రైతులు అరిగోస పడుతున్నారన్నారు.జూన్ మొదటి వారంలో నైరుతి రుతుపవనాలు వస్తున్న నేటి వరకు కాంటాలుగాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇప్పటికే ఈదురు గాలులతో వడగండ్ల వానతో రైతులు సగం నష్టపోయారని మిల్లర్లు, అధికారులు, కుమ్మక్కై తరుగుదలతో కొంత మోసం జరుగుతుందని వీటిని పక్కనపెట్టి సీఎం కేసీఆర్ దశాబ్ది ఉత్సవాలను జరుపుకోవడం సరైనది కాదన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు పాక అమృతమల్లు,రేసు లింగయ్య, యూత్ మండల అధ్యక్షులు మామూనూరి ఉపేందర్,కార్యదర్శి కసనబోయిన లింగయ్య, చెన్ను,పులిగిల లింగయ్య, కూజా ఎల్లేష్, సాయి, మలయ్య, రవి, మహేందర్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.



రైల్వే శాఖ నిర్లక్ష్యం, ప్రభుత్వ విధానాలతో ప్రమాదం

- ప్రమాదంలో మరణించినవారికి సీపీఐ(ఎం) సంతాపం
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఒడిశా రాష్ట్రం బహనాగా రైల్వే స్టేషన్ సమీపంలో జరిగిన ఘోర రైలు ప్రమాద ఘటనలో ఇప్పటివరకు సుమారు 300 మంది ప్రయాణీకులు మరణించినట్టు, 1000 మంది తీవ్ర గాయాలపాలైనట్టు తెలుస్తున్నదని, ఈమరణాల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉందని ప్రయాణీకులలో సుమారు 170మంది తెలుగు రాష్ట్రాలనుండి ఉన్నారని, కొద్దిమంది ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారని వార్తలు వస్తున్నాయని ఈ ఘటన పట్ల సీపీఐ(ఎం) జిల్లా కమిటీ తీవ్ర దిగ్భ్రాంతిని తెలియజేస్తున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరణించిన వారికి సంతాపం, వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నామన్నారు.రైల్వేల ఆధునీకరణలో భాగంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఇలాంటి ప్రమాదాలు సంభవించాయని ఆవేదన వ్యక్తం చేశారు.వేలాదిమంది ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే స్టేషన్ల సొబగుల కోసం రూ.కోట్లు ఖర్చు పెడు తున్నారని, అదే సమయంలో రైల్వేలైన్లు, సిగ్నల్స్ వ్యవస్థ, ట్రాక్‌ల ఆధునీకరణ చేపట్టక పోవడం శోచనీయమన్నారు. రైల్వేశాఖలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని గుర్తు చేశారు.ప్రధానంగా ట్రాక్ పర్యవేక్షణ, తదితరాల్లో కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగులు పనిచేస్తున్నారని పేర్కొన్నారు.ఈ ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని, గాయపడినవారికి మెరుగైన వైద్య సదుపాయం అందించాలని రైల్వే భద్రతకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

ఉపాధికూలీల సమస్యల పరిష్కారం కోసం 5న కలెక్టరేట్ ఎదుట ధర్నా



నవతెలంగాణ-చివ్వెంల

జిల్లాలో ఉపాధి హామీ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూన్ 5న సూర్యాపేట కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు పిలుపునిచ్చారు.శనివారం మండలపరిధిలోని పాండ్యానాయక్‌తండాలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు.అనేక పోరాటాల ఫలితంగా సాధించుకున్న ఉపాధి హామీచట్టాన్ని కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తూ చట్టం రద్దుకు ప్రయత్నిస్తుందని విమర్శించారు.ఉదయం ,సాయంత్రం రెండు పూటలా ఫొటోలు ఉపాధి కూలీలవి తీయాలనే నిబంధన మూలంగా ఉపాధి కూలీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండుటెండల్లో పనిచేస్తున్న ఉపాధి కూలీలకు కనీస సౌకర్యాలైన తాగునీరు, మెడికల్ కిట్లు, టెంటు ,మెడికల్ కిట్లు ,పారా ,గడ్డపార వంటి పనిముట్లు లేవన్నారు.పని అడిగిన ప్రతి కుటుంబానికి సంవత్సరానికి వంద రోజులు పని కల్పించాల్సిన ప్రభుత్వం కేవలం 40 రోజులకు మించి పని ఇవ్వడం లేదని విమర్శించారు.పది వారాలుగా జిల్లా వ్యాప్తంగా పనిచేసిన కూలీలకు నేటికీ బిల్లుల రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధికూలీలు ధర్మ, రాంజీ, వెంకటి, తుల్జా,నీలా,లచ్చి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీలను తరలించడం సమంజసం కాదు

నవతెలంగాణ-సూర్యాపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు దినోత్సవ వేడుకలకు రైతులు హాజరు కావాల్సి ఉండగా, రైతులను కాకుండా ఉపాధి పనులు నిర్వహించే కూలీలను రైతు దినోత్సవ వేడుకలకు తరలించడం ఎంతవరకు సమంజసమని, ఈ చర్యకు పాల్పడిన వారిపై ప్రభుత్వం ,అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం స్థానిక మల్లువెంకటనర్సింహారెడ్డి భవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వివిధ గ్రామాలలో నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలకు రైతులను సమీకరించి వేడుకలు నిర్వహించాల్సి ఉందన్నారు.అందుకు విరుద్ధంగా జిల్లావ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఉపాధికూలీలతో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటన్నారు.ఈ ఘటనపై జిల్లా ఉన్నత అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్య తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు సత్యం, జిల్లా సహాయ కార్యదర్శి నల్లమేకల అంజయ్య ఉన్నారు.

సూర్యాపేటరూరల్: రైతు దినోత్సవ వేడుకలకు రైతులు హాజరు కావాల్సి ఉండగా రైతులను కాకుండా ఉపాధి పనులు నిర్వహించే కూలీలను రైతు దినోత్సవ వేడుకలకు తరలించడం ఎంతవరకు సమంజసమని, వారిపై ప్రభుత్వం ,అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మికసంఘం మండల ప్రధానకార్యదర్శి నోముల ధనమూర్తి డిమాండ్ చేశారు. మండలపరిధిలో రామారం గ్రామంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయకార్మిక సంఘం నాయకులు పల్స సురేందర్, సీపీఐ(ఎం)మండల కమిటీ సభ్యులు పల్స భిక్షం పాల్గొన్నారు.



సూర్యాపేటలో...



మంచినీటి సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ-నాగారం

ఉపాధిహామీ కూలీలకు మంచినీటి సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎం)మండల కార్యదర్శి కడియంకుమార్ డిమాండ్ చేశారు శనివారం నాగారం మండలపరిధిలోని పసునూరు గ్రామంలో ఉపాధి హామీ చట్టం కింద పనిచేసే కూలీల సమస్యలను అడిగి తెలుసుకుని మాట్లాడారు. కూలీలకు గడ్డపార,తట్ట,టెంట్ సౌకర్యం లేదన్నారు.అధికారులు ఉపాధి హామీ కూలీలకు ఎలాంటి మౌలిక వసతులు సమకూర్చడం లేదన్నారు.కూలీలకు మౌలికవసతుల కల్పన విషయంలో ఎవరైనా నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు గుడిపూడి వెంకటేశ్వర్లు,రాములమ్మ, ముత్తమ్మ, ఎల్లమ్మ, సైదమ్మ, తదితరులు పాల్గొన్నారు.



ఔదార్యం చాటుకున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మానసిక రోగానికి మందు లేదన్నది లోకోక్తి.అటువంటిది క్యాన్సర్ బారిన పడిన బాధితురాలు భవిష్యత్‌లో ఏమి జరుగనుందన్నదనేది కళ్లెదుటే సాక్షాత్కరిస్తున్నప్పుడు ఆ బాధను ఓదార్చడం ఏ ఒక్కరి తరం కాదు.ఇది నిజం.అయినా ఆ పేషెంట్‌కు ధైర్యం అనే మందును రంగరించి క్యాన్సర్ ను జయించాలంటూ రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి తన ఔదార్యాన్ని చాటుకున్నారు.సహజంగానే వ్యాధుల బారిన పడిన బాధితులను అక్కున చేర్చుకోవడం ఆర్థికంగా వేసులు బాటు లేని కుటుంబాలకు బాసటగా నిలబడడం విద్యార్థి ఉద్యమాల నుండి ఆయనకున్న నైజం. అటువంటిది అధికారంలో ఉండడం అందులో మంత్రి హోదాలో ఉండడం ఆయన నైజానికి కలిసి వచ్చే అంశం అయితే సూర్యాపేట నియోజకవర్గ ప్రజలకు అదో వరమైంది.గడిచిన తొమ్మిదేండ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్న వారికి అండగా ఉండడంతో పాటు అందు కోసమే ప్రత్యేకంగా ఒక మనిషిని పెట్టి సేవలు అందిస్తున్న సదరు మంత్రి క్యాన్సర్ బారిన పడిన ఓ పేషెంట్ ఉదంతం దృష్టికి చేరింది.తెలిసిన వెంటనే ఆ పేషెంట్ బాగోగులు వాకబు చేసుకున్న మంత్రి సదరు పేషెంట్ మనసులోని భావాలను అర్థం చేసుకున్నారు.మనోధైర్యంతో ఆ పేషెంట్‌లోని భయాన్ని దూరం చేయడం ద్వారా క్యాన్సర్ మీద విజయం సాధించేలా ధైర్యం అనే మందుతో ఓ ప్రయోగానికి శ్రీకారం చుట్టారు.అంతే కాకుండా అప్పటికే ఏదో జరిగి పోతుందనుకున్న పేషెంట్‌కు మంత్రితో కలిసి ఒక్కసారి భోజనం చేయాలని, ఒక్కసారి అయినా పోలీస్ ఆఫీసర్ కావాలన్న మనస్సులోని మాటను ఆ పేషెంట్ మంత్రి ముందు వెలిబుచ్చింది.మంత్రి వెంటనే ఆ పేషెంట్‌ను, కుటుంబ సభ్యులను సాదరంగా తన ఇంటికి ఆహ్వానించారు.రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో బిజీగా ఉన్న మంత్రి జగదీశ్‌రెడ్డి తమ లాంటి సామాన్యులకు టైం ఇవ్వడం అంటే మామూలు మాట కాదనుకున్న ఆ కుటుంబం శనివారం మంత్రి ఇంటికి చేరుకున్నారు.సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని చివ్వెంల మండలం జగన్‌తండాకు చెందిన ధరావత్ చాంప్లా-భూభా దంపతుల కుమార్తె స్వాతి చదువుతో పాటు ఆట పాటల్లోనూ చాలా యాక్టివ్‌గా ఉంటుంది.డిగ్రీ రెండవ సంవత్సరంలో ఉన్న స్వాతి ఒక్కసారిగా జ్వరం బారిన పడింది.దానికి తోడు కామెర్లు రావడం ఆపై ప్రాంక్రియాటిస్ కేన్సర్ గా మారడంతో ఒక్కసారిగా కుటుంబ సభ్యులు మానసిక ఆందోళనకు గురయ్యారు. మందులతో కాలాన్ని నెట్టుకోస్తున్న స్వాతి పరిస్థితి చెయ్యి దాటి పోయేలా ఉందనుకున్న తల్లి తండ్రులు ధైర్యంగా ఒక అడుగు ముందుకేసి క్యాన్సర్‌తో పోరాడుతున్న బిడ్డ తో వచ్చిన వ్యాధి తగ్గుతోందో లేదో తెలియదు కానీ నీకు ఏమైనా కోరికలు ఉంటే చెప్పమ్మా అన్న ప్రశ్నకు సమాధానం విన్న తల్లి తండ్రులు ఒక్కసారిగా నిర్ఘాంత పోయారు.స్వాతి తనకు మంత్రితో మాట్లాడాలని..ఆయన్ను చూడాలని. ఆయనతో కలిసి భోజనం చేయాలని ఉందంటూ తన మనస్సులోని మాట బయట పెట్టింది.ఇది విన్న డాక్టర్ల బృందం మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.అందుకు స్పందించిన మంత్రి అన్ని ఏర్పాట్లు చేసి ఆమెతో పాటు కుటుంబ సభ్యులతో కలిసి అల్పాహారం చేశారు.ఈ క్రమంలోనే తనకు ఒక్కసారి పోలీస్ ఆఫీసర్ కావాలని ఉందని మంత్రికి విన్నవించుకుంది.వెంటనే ఎస్పీ రాజేంద్రప్రసాద్‌కు ఫోన్‌లో విషయాన్ని వివరించి ఆ పద్ధతిలో స్వాతి మనస్సులోని మాటను తీర్చాలంటూ ఆదేశించారు.మొత్తం మీద నెరవేరిన ఆశ.. సరికొత్త శ్వాసతో స్వాతి ఆనంద ఘడియలను మంత్రితో పంచుకున్నారు.

రైతు సంక్షేమమే మార్కెటింగ్ లక్ష్యం

నవతెలంగాణ-సూర్యాపేట

రైతుసంక్షేమమే మార్కెటింగ్ లక్ష్యమని ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియోద్దీన్ అన్నారు.రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు నిర్వహణలో భాగంగా శనివారం స్థానిక కొత్త మార్కెట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.ఈ-నామ్ ద్వారా అద్భుతమైన ఫలితాలు సాధించుకున్నామన్నారు. , రైతు సంక్షేమమే మార్కెటింగ్ లక్ష్యమని పేర్కొన్నారు. మార్కెటింగ్ పరిధిలో 24 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల 9 గోదాముల ఉన్నాయని తెలిపారు.58427 మంది



నూతనకల్‌లో..

రైతుల నుండి 13 లక్షలా 6 వేల క్వింటాల ధాన్యం వ్యాపారులకు విక్రయించి రైతులకు రూ.252.29 కోట్లు రైతులకు అందించామని తెలిపారు. అలాగే పత్తి విక్రయాల ద్వారా రైతులకు రూ. దాదాపు 50 లక్షల వ్యాపారుల ద్వారా చెల్లించామని తెలిపారు. అన్నారు.పంట సాగు విధానంలో రైతులకు ప్రత్యేక తర్ఫీదు ఇస్తూ రైతు వేదికల ద్వారా మెళకువలు, అవగాహన కల్పిస్తున్నారన్నారు.అనంతరం రైతులను ఘనంగా సన్మానించారు.సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో కమిషన్ అసోసియేషన్ అధ్యక్షులు టీవీ.సాగర్, కార్యదర్శి స్వర్ణసింగ్, ట్రేడర్స్ అసోషియేషన్ అధ్యక్షులు పర్వతాలు, గోపాల్‌రావు, రైస్‌మిల్స్ అధ్యక్షులు బి.సీతయ్య, దాల్ మిల్స్ కార్యదర్శి సీహెచ్.వెంకన్న, రైతు బజార్ ఎస్టేట్ అధికారి అరునిమ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి: మండలకేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ వారోత్సవాలలో భాగంగా శనివారం ఘనంగారైతు సంబురాలు నిర్వహించారు.ఈసందర్భంగా రైతులకు వివిధ రకరకాల ప్రోత్సాహకాలు అందించారు.ఈ కార్యక్రమంలో మఠంపల్లి సర్పంచ్ మన్నెం శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గుండా బ్రహ్మారెడ్డి, ఎంపీపీ ముడావత్ పార్వతి, జెడ్పీటీసీ బానోతు జగన్‌నాయక్, మండల వ్యవసాయ అధికారి దేవప్రసాద్, క్లస్టర్ ఇన్‌చార్జి శ్రావ్య,వర్ధాపురం ఎంపీటీసీ జ్యోతి అశోక్‌నాయక్, రైతులు సాములపుల్లారెడ్డి, శ్రీకాంత్, నాగరాజు, ఓబుల్‌రెడ్డి, అభినాష్‌రెడ్డి, నర్సింహారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, శివారెడ్డి, మట్టయ్య, నాగరాజు, సురేష్, రామచంద్రయ్యతదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు: మండలంలోని బొత్తలపాలెం, గుడిగుంట్లపాలెం, జాన్‌పహాడ్ రైతువేదికల్లో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాల్లో రైతులతోపాటు ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు, రైతు భీమా, 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, పంటల కొనుగోలు తదితర పథకాలు తెలంగాణ రైతాంగంలో గుణాత్మకమైన మార్పులు తీసుకొచ్చిందని అధికారులు ప్రజాప్రతినిధులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యాగోపాల్‌నాయక్, వైస్‌ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యుడు మలమెంటు దర్గారావు, ఏఈఓ శారద, సర్పంచులు సుమన్, నేరేడుసైదులు, వ్యవసాయ జిల్లా అధికారి వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు కీత శ్రీను, అప్పిరెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెంకన్న, కొత్త వీరారెడ్డి,అందె వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్: పట్టణంలోనే బంజారా భవన్ వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవం నిర్వహించారు పీఏసీఎస్ చైర్మెన్ ఎరగాని శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటు తర్వాత రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి వారికి గిట్టుబాటు ధర కల్పించి అభివృద్ధి దిశలోకి తీసుకొచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జయశ్రీ,బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు చిట్యాలఅమర్‌నాథ్‌రెడ్డి,బెల్లంకొండ అమర్,గిన్‌రెడ్డి వెంకట్‌రెడ్డి, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉత్తమ రైతులకు సన్మానం చేశారు.

నాగారం: రైతు సంక్షేమమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎంపీపీ కూరం మణి వెంకన్న అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాగారం, వర్ధమానుకోట, ఫణిగిరి క్లస్టర్లలోని రైతు వేదికల వద్ద రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గుంతకండ్ల మణిమాల గుంటకండ్ల రామచంద్రారెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ గుండగాని అంబయ్య, కల్లెట్లపల్లి ఉప్పలయ్య పొదిల రమేష్, ప్రత్యేక అధికారులు, డీఎల్‌పీఓ సాంబిరెడ్డి, పీఆర్ డీఏ కొండయ్య, ఇరిగేషన్ డీఈ పిచ్చయ్యతహసీల్దార్ హరిశ్చంద్రప్రసాద్, ,ఎంపీడీవో శోభారాణి,ఏఓ గణేష్, ఏఈఓలు సాయిరాజ్, రమ్యతేజ, వసీమ పాల్గొన్నారు.

కోదాడరూరల్:మండలపరిధిలోని గుడిబండ, అల్వాలపురం, కాపుగల్లు, చిమిర్యాల గ్రామాలలోని రైతువేదికల్లో రైతుదినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ చింతా కవితరాధారెడ్డి, సర్పంచులు అలివేలు మంగమ్మ, శోభారాణి, దొంగల లక్ష్మీనారాయణ,పాముల మస్తాన్, మండల వ్యవసాయ అధికారిణి రజిని, సొసైటీ చైర్మెన్లు ఆవుల రామారావు, నలజాల శ్రీనివాసరావు, వెటర్నరీ డాక్టర్ నాగేంద్రబాబు,పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ విస్తరణాధికారులు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పాల్గొన్నారు.



కోదాడలో..

మునగాల: మండలంలోని నేలమర్రి గ్రామంలో తెలంగాణ రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ వేడుకలకు ము ఖ్య అతిథిగా ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ హాజరై మాట్లాడారు వ్యవసాయ రంగంలో దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు.అంతకుముందు రైతులు వందలాది ట్రాక్టర్లతో ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కిశోర్‌కుమార్, తహసీల్దార్ జవహర్‌లాల్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు సుంకర అజయ్‌కుమార్, ఏడీఏ వాసు,బీఆర్ఎస్ మండల అధ్యక్షులు రమేష్, బీఆర్ఎస్ నాయకులు నల్లపాటి శ్రీనివాసరావు, మాజీ జడ్పీటీసీ ఉపేందర్, మండల ప్రజాప్రతినిధులు, పీఏసీఎస్ చైర్మెన్ల వల్లపురెడ్డి రాంరెడ్డి, తొగరు సీతారాములు, కందిబండ సత్యనారాయణ, సర్పంచ్ సోములు, బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఎలకా వెంకటరెడ్డి పాల్గొన్నారు.



హుజూర్‌నగర్‌లో..

మద్దిరాల:రాష్ట్రంలో దండగన్న వ్యవసాయాన్ని పండగల చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనిని సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కన్నా సురాంభ వీరన్నగౌడ్, వైస్‌ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారి వికాస్‌పాటిల్, ఎంపీడీవో సరోజ, తహసీల్దార్ అమీన్‌సింగ్, ఏఈఓలు అనూష, రాకేష్, వివిధ గ్రామాల సర్పంచులు ఎస్‌ఏ ఇంతియాజ్ కాతున్,రజాక్, దామర్ల వెంకన్న, అక్కిరెడ్డి జ్యోతి ఉపేందర్‌రెడ్డి, ఎంపీటీసీలు, రైతు కోఆర్డినేటర్లు వడ్డానంమధుసూదన్,వల్లపు రమేశ్, ఎస్సీ సెల్ మండలఅధ్యక్షుడు గోల్కొండ మల్లేష్,రైతులు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి: రైతుసంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో రైతులకు అండగానిలుస్తూ నేడు దేశానికే ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తిరుమలగిరి మండలంలోని తొండ రైతు వేదిక ఆవరణలో జరిగిన రైతు దినోత్సవ వేడుకల్లో పాల్గొని ఆయన ప్రసంగించారు.తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలోని ఎస్ఎస్ఆర్ ఫంక్షన్‌హాల్ నుండి తొండ గ్రామంలోని రైతు వేదిక వరకు దాదాపు 500 మందికి మించి రైతులు ఏర్పాటు చేసిన భారీ ట్రాక్టర్ల ర్యాలీలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. తుంగతుర్తి నియోజకవర్గానికి రెండు హైవే లను మంజూరు చేయించానని అన్నారు. తుంగతుర్తి, జనగాం, నకిరేకల్, తానంచెర్ల రోడ్డు పూర్తికాగా వలిగొండ తిరుమలగిరి -తొర్రూరు రోడ్డు పనులు సాగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జదీపికాయుగంధర్‌రావు, అడిషనల్ కలెక్టర్ హేమంత్‌పాటిల్,రైతుబంధు జిల్లా అధ్యక్షులు ఎస్‌ఏ.రజాక్, తిరుమలగిరి మార్కెట్ కమిట చైర్మెన్ కొమ్మినేని స్రవంతి సతీష్‌కుమార్, ఎంపీపీ నెమరు గొమ్ముల స్నేహలత, జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, పీఏసీఎస్‌చైర్మెన్ పాలెపు చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, తహసీల్దార్ రమణారెడ్డి, ఎంపీడీవో ఉమేష్‌చారి, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు

నూతనకల్: రైతుల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వధ్యేయమని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి,జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు.మండలకేంద్రంతో పాటు మండలపరిధిలోని రైతు వేదికలలో రాష్ట్ర దశాబ్ద ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన సంబురాల్లో వారు మాట్లాడారు.అనంతరం రైతులు ర్యాలీగా రైతువేదిక దగ్గరకు వచ్చిన ఎడ్లబండ్లు, ట్రాక్టర్ల ర్యాలీలు రైతులను ఆనందింపజేశాయి.ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ కనకటి వెంకన్న, ఎంపీడీఓ ఇందిర, తహసీల్దార్ జమీరోద్దీన్, మండల వ్యవసాయ అధికారి మురళి, వ్యవసాయ విస్తరణ అధికారులు జానయ్య,శ్రావణి, మౌనిక, మురళి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మున్నా మల్లయ్య, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, నాయకులు వన్నాల సైదిరెడ్డి,మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలపరిధిలోని లింగగిరి, రైతువేదికల వద్ద నిర్వహించే కార్యక్రమాల్లో శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం రాకముందు రైతు ఆత్మహత్యలు ఎక్కువగా ఉండేవని, సాగునీరు, విద్యుత్‌శక్తి సౌకర్యాలు సరిపడ లేక వ్యవసాయం అంటే దండగ అనే పరిస్థితి ఉండేదన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి యాదయ్య, రాహుల్, ఆర్డీవో వెంకారెడ్డి, ఎంపీపీ గూడెపు శ్రీను, జెడ్పీటీసీ కోప్పుల సైదిరెడ్డి, సర్పంచులు కర్నాటి అంజిరెడ్డి, అద్దంకి సైదేశ్వరరావు, లింగగిరి, వేపలసింగారం పీఏసీఎస్ చైర్మెన్లు కట్టా గోపాల్‌రావు, ఊరే రాధాకృష్ణ, ఏడీఏ సంధ్యారాణి, ఏఓ స్వర్ణ, ఏఈఓ సతీష్ పాల్గొన్నారు.



మునగాలలో..



రైతు వేదికను ప్రారంభించిన ప్రభుత్వ విప్ సునీత

నవతెలంగాణ- మోటకొండూర్



తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం వ్యవసాయ రంగ దినోత్సవం నిర్వహించారు. మండలంలోని చాడ గ్రామంలో రైతువేదికను ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ ప్రతిభ, పీఏసీఎస్ గంధ మల్ల జహంగీర్, చాడసర్పంచ్ మల్గ ఎట్టమ్మ, కాటేపల్లి గ్రామ సర్పంచ్ మంత్రి రాజు, కొండాపురం సర్పంచ్ మమత, నాంచారి పేట సర్పంచ్ పైళ్ళ వినోద సుధాకర్ రెడ్డి, కదిరేనిగూడెం సర్పంచ్ వేముల పాండు ,అధికారులు డి ఆర్‌డీఏ నాగిరెడ్డి, ఎంపీడీఓ వీరస్వామి, ఏడి పద్మావతి, చాడ క్లస్టర్‌లోని ఆరు గ్రామపంచాయతీల పరిధిలోని రైతులు పాల్గొన్నారు.

కుంగ్‌ఫూ మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్ట్ సాధించిన కల్లూరి రాఘవ

- అభినందించిన డీసీపీ

నవతెలంగాణ - భువనగిరి



కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్‌లో బ్లాక్ బెల్ట్ సాధించిన కల్లూరి రాఘవ చైతన్యను శనివారం తన క్యాంపు కార్యాలయంలో డీసీపీ ఎం.రాజేష్ చంద్రా అభినందించారు. టైగర్ కుంగ్‌ఫూ కరాటే స్పోర్ట్స్ అకాడమీ అధ్వర్యంలో నాలుగేండ్లుగా శిక్షణ పొందుతూ నేడు బ్లాక్ బెల్ట్ సాధించాడు. అదేవిధంగా మాస్టర్ జటంగి సందీప్ కూడా అభినందించారు. ఆయన చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా డీసీపీమాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు స్పోర్ట్స్ లో శ్రద్ధ చూపాలని క్రీడలు మానసిక,శారీరక ప్రశాంతతను కలిగిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో కుంగ్ ఫు మాస్టర్ జటంగి సందీప్ ,రాఘవ తండ్రి కల్లూరి మల్లేశం పాల్గొన్నారు.

కాంగ్రెస్ సోషల్ మీడియా పట్టణ కోఆర్డినేటర్‌గా అజయ్ త్రివేది

నవతెలగాణ -యాదగిరిగుట్ట



యాదగిరిగుట్టలో శనివారం కాంగ్రెస్ సోషల్ మీడియా పట్టణ కోఆర్డినేటర్ గా నియామకమైన గుండ్లపల్లి అజయ్ త్రివేడి గౌడ్‌కు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల ఐలయ్య , సోషల్ మీడియా నియోజకవర్గ కన్వీనర్ గుడ్ల నరేష్ కుమార్ నియామక పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు నరసింహ గౌడ్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి నరసింహ గౌడ్, కొమ్ము గాని రాము గౌడ్, గుండ్లపల్లి రాము గౌడ్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొజ్జ సాంబేష్ రజక, భువనగిరి శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సంబరాలు ఎవరికోసం!

- టీపీసీసీ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

నవతెలంగాణ -సంస్థాన్‌నారాయణపురం



రైతులు ధాన్యం అమ్ముడు పోక ఇబ్బందులు పడుతుంటే పరిష్కరించాల్సిన ప్రభుత్వం పట్టించుకోకుండా సంబరాలు జరుపుకోవడంలో అర్థం లేదని పీసీసీ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఆరోపించారు.పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండలంలోని గంగ మూల తండా,సర్వేలు, నారాయణపురం గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను శనివారం నాడు ఆయన స్థానిక నాయకులు,రైతులతో కలిసి సందర్శించారు.చైర్మెన్ మిల్లర్లు కుమ్మక్కై ధాన్యం అధికంగా తూకం వేస్తూ రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు.కొనుగోలు కేంద్రాల వద్దధాన్యం తూకం కాక ఇబ్బందులు పడుతున్న రైతులతో మాట్లాడారు.వారి ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు.ధాన్యం కుప్ప పోసుకొని 50 రోజులు దాటుతున్న రంగు మారిందంటూ,తేమ ఉందంటూ ధాన్యాన్ని తూకం వేయడం లేదని మహిళ కౌలు రైతు అబ్బనగొని పద్మ కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.మిల్లర్లతో కొనుగోలు కేంద్రం నిర్వాహకులు కుమ్మక్కు అయ్యారని ఆరోపించారు.గంగ మూల తండాలో బస్తా 40 కిలోలకు బదులు 42.300 అదనంగా జోకుతున్నారన్నారు.ఇదేం పద్ధతి అని ప్రశ్నిస్తే 41.200 కిలోలు జోకాలి పొరపాటుగా ఇదొక్కటే బస్తా ఇలా జరిగింది అంటూ హమాలీలు చెప్పడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. తూకం పేరుతో మోసం చేయడం,గిట్టుబాటు ధర కల్పించకపోవడం, ధాన్యం పై కప్పుకునే పట్టాలు ఇవ్వకపోవడం,సరైన సమయానికి ధాన్యం కొనక పోవడం,రుణమాఫీ చేయకపోవడం, అమ్ముకున్న ధాన్యానికి డబ్బులు రాకపోవడం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని ప్రభుత్వం రూ.120 కోట్లు రైతు సంబరాలకు ఖర్చు పెట్టడంలో అర్థం లేదన్నారు.ఆయనవెంట కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షులు ఏపూరి సతీష్,నాయకులు ఎం. బాలకృష్ణ,రాసమల్ల యాదయ్య, చక్కెర చంద్రారెడ్డి, నర్రె లింగస్వామి, జినుకల మారయ్య,జినుకల శ్రీను, మెగావత్ గోటియా నాయక్త, కొర్ర నిఖిల్రు, బిచ్చు నాయక్, బాలా నాయక్, ఉదావత్ పాండు నాయక్, రాజు నాయక్ బాలకృష్ణ, కుర్ర రాములు నాయక్ తదితరులు ఉన్నారు.

మీ పిల్లలను ప్రభుత్వ బడికి పంపించండి

నవతెలంగాణ- రామన్నపేట



కొద్ది రోజుల్లో నూతన విద్యా సంవత్సరం ప్రారంభమవుతున్నందున మండలంలోని మునిపంపుల గ్రామ ప్రాథమిక పాఠశాల, శోభనాద్రి పురం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులు శనివారం బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందిస్తున్నామని ప్రభుత్వం విద్యార్థులకు అనేక సౌకర్యాలను సదుపాయాలను కల్పిస్తుందని వాటిని సద్వినియం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, కంచి రవికుమార్, సిల్వేరు అనిల్ కుమార్, శ్రీనివాస్, కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

వలిగొండరూరల్ : బడిఈడు పిల్లలను బడిలో చేర్పించాలని మండల విద్యాధికారి శ్రీధర్ అన్నారు. శనివారంమండలంలోని నాగారంలోని ప్రాథమికోన్నత పాఠశాల పరిధిలో ఉపాధ్యాయులతో కలిసి బడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 1 వ తరగతి నుండి 9 వ తరగతి వరకు ఇంగ్లీషు మీడియం బోధిస్తామని, ఈ నెల 17 వ తేది వరకు మండలవ్యాప్తంగా బడిబాట కార్యక్రమం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ఉపాధ్యాయులతో కలిసి కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నివారించడంలో ప్రజలు భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ప్లాస్టిక్‌ను నివారించడంలో ఆలేరు పురపాలక సంఘం ప్రజలు భాగస్వామ్యం కావాలని, పురపాలక సంఘం కమిషనర్ చక్రపాణి కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రెడ్యూస్, రివ్యూస్, రీసైకిల్ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 12 వార్డులలో, నిరుపయోగంగా ఉన్న ప్లాస్టిక్ పాత సామాన్లను, పాత బట్టలు ఉపయోగకరమైనవి, ప్లాస్టిక్ సీసాలు, ఇతర వస్తువులను సేకరిస్తున్నామన్నారు. ఈ సెంటర్ల ద్వారా ఇంట్లో పాత వస్తువులు , పనికిరాని వస్తువులు, నిరూపయోగంగా ఉన్నవి, పనికిరానివి, పక్కన పడేసినవి, ఇంట్లో ఉన్నవి,స్వచ్ఛందంగా తీసుకువచ్చి స్థానిక ప్రజలు అందజేయాలని కోరారు. డొనేట్ చేసిన వస్తువులు ఉపయోగకరమైన వైతే సోషల్ ఆర్గనైజేషన్ ,ఎన్జీవోస్ , స్వచ్ఛంద సంస్థల ద్వారా నిరుపేదలకు అందజేయడం జరుగుతుందన్నారు. ప్లాస్టిక్ సామాన్లను రీసైకిల్ చేయబడుతుందన్నారు. పాత బట్టలు పాత పుస్తకాలు పిల్లలు ఆడుకునే వస్తువులను , విరిగిపోయినవి ప్లాస్టిక్ వస్తువులు పాత చెప్పులు అనాథ ఆశ్రమాలకు, అనాథ పిల్లలకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ కప్ ప్రదానం

నవ తెలంగాణ- ఆలేరుటౌన్

మహేంద్ర యువసేన ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం ఆవరణలో, తెలంగాణ రాష్ట్ర లెవెల్ టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ లో శనివారం యాదాద్రి లైన్స్ తరుపున ఆడి మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కు ఎంపికైన వేణుకు మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ కప్‌ను బీఆర్ఎస్ యువజన నాయకులు దయ్యాల సంపత్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పత్తి వెంకటేష్, యూత్ జనరల్ సెక్రెటరీ జింకల భరత్, బి ఆర్ ఎస్ పార్టీ యువజన నాయకులు మండల రామ్మూర్తి,ఆలేరు టౌన్ సోషల్ మీడియా కో కన్వీనర్ కటకం బాలరాజ్, 12వ వార్డు యూత్ అధ్యక్షులు కొడిమెల ఎలేందర్ గౌడ్, చింటూ, మరియు టోర్నమెంట్ ఆర్గనైజర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి కార్యక్రమం రద్దు

నవతెలంగాణ -భువనగిరిరూరల్



ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని ఈ నెల 5 వ తేదీన రద్దు చేసినట్టు కలెక్టర్ పమేలా సత్పతి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 2 నుండి 22 వ తేదీ వరకు 21 రోజుల పాటు ప్రభుత్వం నిర్వహిస్తున్న రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ఏర్పాట్లలో జిల్లా యంత్రాంగం నిమగ్నమై ఉండడం వల్ల 5న ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్టు తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

ఘనంగా రైతు దినోత్సవం



యాదగిరిగుట్టరిరూరల్

నవతెలంగాణ - యాదగిరిగుట్టరూరల్

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవం కార్యక్రమం యాదగిరిగుట్ట మండలం పరిధిలోని మసాయిపేట, వంగపల్లి, సైదాపూర్ రైతు వేదికలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మెన్, టెస్కాబ్ వైస్ చైర్మెన్ గొంగిడి మహేందర్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, పంటల కొనుగోలు వంటివి రైతులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని తెలిపారు. అలానే వంగపల్లి, సైదాపూర్ రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో జెడ్పీటీసీ అనురాధ, బీర్ల శంకర్, పీఏసీఎస్ చైర్మెన్ ఇమ్మడి రామ్ రెడ్డి, సర్పంచ్ వంటేరు సువర్ణ, ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ డైరెక్టర్లు, రైతు బంధు సమితి అధ్యక్షులు, పాల సంఘం చైర్మెన్లు, రైతులు, మండల స్పెషల్ ఆఫీసర్ చందన, ఎంపీడీఓ ప్రభాకర్ రెడ్డి, ఎంఎఓ రాజేష్ కుమార్, ఏఈఓతదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో, మండలంలో రైతు దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. పట్టణ కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్‌చింతల దామోదర్ రెడ్డి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతుబంధు, రైతు బీమా,



అడ్డగూడూరు

ఉచిత విద్యుత్తు, తదితర వ్యవసాయ పథకాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచులు, సింగిల్ విండో డైరెక్టర్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, నాయకులు, రైతులు, అధికారులు పాల్గొన్నారు.

అడ్డగుడూర్ : మండల కేంద్రంలోని రైతు వేదికల వద్ద పండగ వాతావరణంలో రైతులు సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దర్శనాల అంజయ్య, జెడ్పీటీసీ శ్రీరాముల జ్యోతిఅయోధ్య మాట్లాడారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలిచాడన్నారు. అదేవిధంగా చౌళ్ల రామారావు, అడ్డగూడూర్ , గట్టు సింగారం రైతు వేదికల వద్ద రైతులు భారీగా పాల్గొని దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేశారు. ఈ



మోత్కూరు

కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నిమ్మ న గొట్టి జోజి, అడ్డ గూడూర్ సర్పంచ్ త్రివేణి దుర్గయ్య, గట్టు సింగారం సర్పంచ్ మద్ది సత్తయ్య, స్పెషల్ ఆఫీసర్ కృష్ణయ్య, ఎమ్మార్వో దశరథ నాయక్, డిటి సత్యనారాయణ, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీ ఓ ప్రేమలత, ఏ ఈ ఓ శ్వేత, ఏ ఈ ఓ దయాకర్ దశబ్ది ఉత్సవాలలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి



రాజాపేట

మహేందర్ నాథ్, వివిధ గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శి కంచి వెంకటేశం, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , వివిధ గ్రామాల రైతులు , తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని గొలనుకొండ ,షారాజీపేట ,గుండ్ల గూడెం గ్రామాలలో రైతు వేదిక క్లస్టర్లలో రైతుల సంబరాలు శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా రైతులకు ఏడి వెంకటేశ్వరరావు ఏవో పద్మజా పిఏసిఎస్ చైర్మన్ మొగలగాని మల్లేశం పంట దిగుబడి పై అవగాహన కల్పించారు. ముందుగా గ్రామాలలో ట్రాక్టర్లు కొబ్బరి మట్టలతో తయారుచేసి రైతులందరికీ కలిసి వీధి వీధిన తిరుగు ఆనాడు రైతులు గ్రామాల్లో చేసిన పండుగను గుర్తించేలా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్, రైతుబంధు కోఆర్డినేటర్ పండరి, సర్పంచులు బైరపాక లక్ష్మి ,శ్రీశైలం, ఐండ పద్మ పర్వతాలు ,కోటగిరి జయమ్మ ,పారుపల్లి లావణ్య ,ఉప సర్పంచులు తండ మైసయ్య, కంతి మహేందర్ ,,ఏ ఈ ఓ లు శాలిని ,నాగార్జున, రాకేష్ పంచాయతీ కార్యదర్శులు కనకరాజు ,రాహుల్ రెడ్డి ,శ్రీకాంత్ రెడ్డి ,ఇందిరా, స్వప్న, సర్వర్ నాయక్, మహేందర్, మల్లేష్ ,రైతులు, రామ నరసయ్య, అశోక్ ,బిక్షపతి ,మధు ,వెంకట పాపిరెడ్డి ,సురేష్ రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరు: రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వ పాలన కొనసాగుతుందని, సీఎం కేసీఆర్ రైతుల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని మోత్కూర్ ఎంపీపీ రచ్చ కల్పనలక్ష్మీనర్సింహారెడ్డి, జెడ్పీటీసీ గోరుపల్లి శారదసంతోష్ రెడ్డి అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మోత్కూర్ మండలంలోని అనాజిపురం , పాటిమట్ల, దత్తప్పగూడెం రైతు వేదికల్లో శనివారం రైతు దినోత్సవం నిర్వహించారు. రైతులు డప్పుచప్పుళ్ల, కోలాటాలతో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ఉత్సాహంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయానికి సాగునీరు అందించాలన్న లక్ష్యంతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని, 24 గంటల విద్యుత్, రైతుబంధు, రైతు బీమాతో పాటు వ్యవసాయ శాఖ నుంచి



ఆలేరురూరల్

అమలు చేస్తున్న కార్యక్రమాలపై వివరించారు. అనంతరం నూతన సాగు విధానాలు, ఎరువుల వాడకం, సస్యరక్షణ పై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. రైతులతో సహపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొణతం యాకూబ్ రెడ్డి, మదర్ డెయిరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీ నర్సింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ కొండా సోంమల్లు, సర్పంచులు మల్లేష్, రజిత, లక్ష్మీ, మండల ప్రత్యేక అధికారి యాదయ్య, ఎంపీడీవో పోరెడ్డి మనోహర్ రెడ్డి, తహసీల్దార్ షేక్ అహ్మద్, ఏవో కె.స్వప్న, ఏఈవోలు ఏఈవోలు ఎం.అశోక్ కుమార్, సైదులు, ఏఎంసీ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట: తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రాజాపేట రైతు వేదికలో ఏర్పాటుచేసిన సభలో డీసీసీబీచైర్మెన్ గొంగిడి మహేందర్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.ప్రభుత్వం రైతుల కోసం రైతుబంధు, రైతు బీమా, సబ్సిడీ ట్రాక్టర్లు, సబ్సిడీ మీద ఆయిల్ ఫామ్ తోటలు పెంపకం, రైతుకు గిట్టుబాటు ధర, ధాన్యం కొనుగోలు కేంద్రాలు రైతులకు 24 గంటల ఉచిత కరెంటు వంటి అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కిందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ గోపగాని బాలమణి యాదగిరి గౌడ్ ,జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్ పిఏసిఎస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ వెంకటరామిరెడ్డి, కాకర్ల ఉపేందర్, మండల పార్టీ అధ్యక్షులు నా గీర్తి రాజిరెడ్డి, మరలా నాగరాజు, గౌట్ లక్ష్మణ్ జిల్లా బిక్షపతి రెడ్డి, మధుసూదన్ రెడ్డి వ్యవసాయ అధికారి మాధవి, ఎమ్మార్వో రవికుమార్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ,ఎంపీవో దినకర్ అన్ని గ్రామాల సర్పంచ్లు ,ఎంపీటీసీలు, రైతు సంఘాల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం మండలంలో పలు గ్రామాల్లో రైతు వేదికల వద్ద రైతు సంబరాలు నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం చేపడుతున్న పలు సంక్షేమ కార్యక్రమాలను రైతులకు వివరించారు. అతి త్వరలో ఖరీఫ్ సాగుకు రాష్ట్ర ప్రభుత్వం అందించనున్న పంట పెట్టుబడి వివరాలను చదివి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుత్తా ఉమాదేవి,జడ్పిటిసి వీరమల్ల భానుమతి,సర్పంచ్ ఎస్. శ్రీహరి, పిఏసిఎస్ చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, దూడ యాదిరెడ్డి,ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, మర్రి వసంత, దొడ వినోద్ రెడ్డివ్యవసాయ అధికారిని ఉమారాణి, ఎంపీడీవో రాములు, తాసిల్దార్ శ్రీనివాస రాజ్, ఏఈఓలు విజయ్, శివకుమార్, పలువురు ఏఈవోలు రైతు సంఘం నాయకులు,



చౌటుప్పల్

టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

తుర్కపల్లి : మండలంలోని తుర్కపల్లి, వాసాలమర్రి, మాదాపూర్, పల్లెపహాడ్, దత్తాయిపల్లి, గంధ మల్ల క్లస్టర్ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు వేదికల్లో రైతు దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వాసాల మరి రైతు వేదికలో సర్పంచ్ పోగుల ఆంజనేయులు అధ్యక్షతన నిర్వహించిన రైతు దినోత్సవ వేడుకలకు ఎంపీపీ భూక్య సుశీల రవీందర్ నాయక్ హాజరై మాట్లాడారు. అనంతరం రైతులందరికీ సహపంక్తి భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జినుకల శ్యాంసుందర్, ఎంపీడీవో మానే ఉమాదేవి, తహసిల్దార్ బ్రహ్మయ్య, పిఏసిఎస్ చైర్మెన్‌సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, రైతుబంధు మండల కన్వీనర్ కొమ్మిరి శెట్టి నరసింహులు, ఎంపీటీసీలు గిద్దె కర్ణాకర్ ,మోహన్ బాబు, సర్పంచులు నాంసాని సత్యనారాయణ, సోక్కుల మోహన్ రెడ్డి ,నాగారం మహేందర్ , కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, రామావత్ మంజుల మహేందర్ నాయక్ ,యాట పోచమని పెంటయ్య, గుడిపాటి వాణిశ్రీ అమరేందర్ రెడ్డి, పిఏసిఎస్ వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, ఏవో దుర్గేశ్వరి, ఎంపిఈఓ వెంకటేశ్వర్లు, ఏపిఎం యాదగిరి, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు రైతులు, తదితరులు పాల్గొన్నారు.



సంస్థాన్‌నారాయణపురం

రామన్నపేట : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం మండలంలో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మునిపంపుల గ్రామంలోని రైతు వేదికలో గ్రామ సర్పంచ్ యాదాసు కవిత యాదయ్య అధ్యక్షతన, మండలంలోని తుమ్మలగూడెం, రైతు వేదికలో సర్పంచ్ కాటేపల్లి సిద్ధమ్మయాదయ్య అధ్యక్షతన రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతులకు అమలు చేస్తున్న పలు అభివృద్ధి కార్యక్రమాలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ గాదె పారిజాతముకుందం, పల్లివాడ సర్పంచ్ కడమంచి సంధ్యస్వామి, కక్కిరేణి సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి, ఎన్నారం సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి, తహసిల్దార్ ఆంజనేయులు, తుమ్మలగూడెం ఎంపీటీసీ



రామన్నపేట

పూస బాలమణి బాలనరసింహ, నిదానపల్లి గ్రామ సర్పంచ్ గుత్త నరసింహారెడ్డి, నీర్నేముల సర్పంచ్ ముత్యాలా సుజాత రవి, కొత్తగూడెం సర్పంచ్ చిల్లర కైలాసం, వ్యవసాయ విస్తరణ అధికారులు మామిండ్ల కిరణ్, ఎం శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



తుర్కపల్లి

దివిస్‌లో వరల్డ్ ఎన్విరాల్‌మెంటన్ డే



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లింగోజిగూడెంలోనే దివిస్ లేబొరేటరీస్ లిమిటెడ్ లో శనివారం వరల్డ్ ఎన్విరాల్ మెంటన్‌డేను పురస్కరించుకొని అంకిరెడ్డిగూడెంలో ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలను తొలగించే కార్యక్రమాన్ని ఆ గ్రామ పంచాయతీ, దివిస్ పరిశ్రమ సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ ముద్దం సుమిత్ర, ఎన్వి రాల్ మెంటల్ ఇంజనీర్ సురేష్, దివిస్ ల్యాబ్స్ డైరెక్టర్ దివిరావు ప్రారంభించి కరపత్రాలను విడుదల చేశారు. తడి చెత్త పొడి చెత్త వేరుచేసి వేయుటకు డ్రమ్ములను గ్రామపంచాయతీకి అందజేశారు. సుమారు 600 మంది దివిస్ ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని 65 నెంబర్ జాతీయ రహదారిపై అంకిరెడ్డి గూడెం పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించుటలో ఉత్సాహంగా పాల్గొని ఆదర్శంగా నిలిచారు. ఇంజనీర్ సురేష్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా దివిస్ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం చాలా సంతోషకరంగా ఉందని కొనియాడారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పార వేయవద్దని, ప్లాస్టిక్ ను ఉపయోగించవద్దని సూచించారు. దివిస్ డైరెక్టర్ దివి రావు మాట్లాడారు పర్యావరణ పరిరక్షణలో దివిస్ సంస్థ ఎప్పుడు ముందుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివిస్ జనరల్ మేనేజర్‌లు పెండ్యాల సుధాకర్, బాలా కిషోర్, సాంబశివరావు, రాఘవేంద్రరావు, వీరయ్య, శివ ప్రసాద్, నరసయ్య వల్లూరి వెంకటరాజు , వార్డు సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

అపన్న హస్తం కోసం బాలుని కుటుంబం ఎదురుచూపు

నవతెలంగాణ- ఆలేరుటౌన్



ఆలేరు పట్టణానికి చెందిన పదేండ్ల సయ్యద్ రేహన్‌కు చాతిలో నీరు చేరిన కారణంగా ప్రాణాపాయ స్థితిలో ఉండగా సికింద్రాబాద్ లోని గాంధీ హాస్పిటల్ లో ఐసీయూలో చికిత్స పొందుతున్నాడు. బాలుడికి ఛాతీ లో నీరు చేరి ప్రాణాపాయ స్థితిలో ఉండగా . చికిత్స కోసం 2లక్షల రూపాయల కావాల్సి ఉండగా , తల్లిదండ్రులు పేదవారు కావడంతో అపన హస్తం కోసం ఎదురుచూస్తున్నారు ., దాతలు తమాను ఆదుకోవాలని 70939 62432 నంబర్ పై ఫోన్ పే లేదా గూగుల్ పే చేసి ఈ బాలుని ప్రాణం కాపాడాలని దాతలను వేడుకుంటున్నారు

మృతుని కుటుంబానికి పరామర్శ

నవ తెలంగాణ- ఆలేరు టౌన్

ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు శివాలయం వీధి కి చెందిన గొట్టిపాముల కాశినాథ్, ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా, పురపాలక సంఘం చైర్మన్ వస్పరి శంకరయ్య పరామర్శించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ,కౌన్సిలర్ భేతి రాములు, కొలుపుల హరినాథ్, ముదిగొండ శ్రీకాంత్, సీసా సత్తయ్య, బింగి గణేష్, ఫయాజ్,టీంకు, కాసుల బాధ బన్నీ,కటకం బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతు దినోత్సవ ఉత్సవాలను అడ్డుకున్న కుంభం

నవతెలంగాణ-భువనగిరిరూరల్



మండలంలోని బొల్లెపల్లి రైతు వేదికలో శనివారం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను కాంగ్రెస్ నాయకులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ బొల్లెపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రెండు నెలలు దాటినాకొనుగోలు చేయకుండా సంబరాలు ఎందుకు అని రాష్ట్ర ఆయిల్ ఫెడ్ ,చైర్మెన్ కంచర్ల రామకృష్ణ రెడ్డిని నిలదీశారు.రైతుల కన్నీళ్లు తుడ్చలేని ప్రభుత్వం ఎందుకని బీఆర్ఎస్ నాయకులని నిలదీశారు. ఈ కార్యక్రమంలో పాశం శివానంద్, చిక్కుల వెంకటేష్, ఎల్లంల జంగయ్య యాదవ్, ఎడ్ల శ్రీనివాస్, బాబురావు, చుక్క స్వామి,కొండల్,అశోక్,కరుణాకర్, నర్సింహ పాల్గొన్నారు.

మండలంలోని హనుమాపురం రైతు వేదిక వద్ద జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్‌కు చెందిన వడపర్తి సర్పంచ్ ఎలిమినేటి కృష్ణారెడ్డి, అనంతారం ఉపసర్పంచ్ విఠల్ వెంకటేశ్, వార్డు సభ్యుడు గూమ్ముల గణేశ్ ఉత్సవాలను అడ్డుకున్నారు. వివిధ గ్రామాలలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనకుండా రైతులు కన్నీరు పెడుతుంటే సంబరాలు ఎంటని ప్రశ్నించారు. మిల్లర్లు ప్రభుత్వం కూమ్మకై రైతుల దగ్గర క్వింటాలుకు 4కిలోలు కట్ చేసుకుంటూ లారీ ల కాంట్రాక్టర్లు అదనంగా బస్తాకు రూ. 3 చొప్పున ఇస్తనే లోడు చేస్తున్నారన్నారు. అడిగితే దమ్ముంటే ధర్నాలు చేసుకోండి అని సొంత పార్టీ నేతలే చెప్పటం సిగ్గు చేటన్నారు. హనుమాపురం సింగిల్ విండో డైరెక్టర్ సిపిఐ మండల కార్యదర్శి దయ్యాల నరసింహ మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేయాలని, కొనుగోలు చేసిన వాటికి వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనంతారం సర్పంచ్ చిందాం మల్లికార్జున్, తిమ్మాపురం సర్పంచ్ పిన్నం లతా రాజు, రైతు సమన్వయ సమితి గ్రామ కోఆర్డినేటర్స్ ఏనుగు పెద్ద లింగారెడ్డి, చిన్నము హరిబాబు, తాజ్పూర్ ఉప సర్పంచ్ ర్యాకల సంతోషా శ్రీనివాస్, డైరెక్టర్లు గుమ్మడి సురేందర్ రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 11న కొత్తగూడెంలో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాము కోరారు.శనివారం మండలకేంద్రంలో బహిరంగసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన ఆవి ష్కరించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో రేగటి లింగయ్య, మహిళా సమైక్య నాయకురాలు, పొదిల వెంకటమ్మ,ఐతరాజులింగయ్య, ఖమ్మంపాటిరామలింగం, వెంకన్న,భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాటమయ్య గుడి నిర్మాణానికి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-కోదాడరూరల్

మండలపరిధిలోని ఎర్రవరం గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న కాటమయ్య దేవాలయానికి మాజీ సర్పంచ్ బాషబోయిన భాస్కర్ రూ.లక్షను విరాళంగా శనివారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధికి పాటు పడతామని తెలిపారు.గౌడ కులస్తుల ఆరాధ్యదైవం కటమయ్య కోరిన కొరకెలు తీర్చే ఇలవేల్పన్నారు.గౌడ సంఘం అధ్యక్షులు పెండం శ్రీనివాసరావు, అనిల్ చందు, బెల్లంకొండ నాగయ్య,



బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రాగుల వెంకటేశ్వర్లు, ఎర్రవరం గ్రామం మాజీ సర్పంచ్ సుల్తానే ముత్తయ్య, ఎర్రవరం మాజీ సర్పంచ్ బోర శ్రీనివాసరావు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, రావుల వెంకటి, పెండెం వెంకట్రావు, మెరుగ జయరాజు, పెండెం బచ్చయ్య, సుల్తాన్ వెంకటేశ్వర్లు,ఎర్రవరం గౌడ సోదరులు పాల్గొన్నారు.



రేషన్ డీలర్లు సమ్మెకు సైరన్ పిలుపు

నాగారం: మండలపరిధిలోని అయా గ్రామాలలో ఉన్న ప్రభుత్వ చౌక ధరల దుకాణాల డీలర్లు శనివారం నుండి రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపుమేరకు ప్రజా పంపిణీ వ్యవస్థను నిలిపివేస్తున్నట్లు మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం అధ్యక్షురాలు పాశం సరస్వతి శనివారం తెలిపారు.ప్రజా పంపిణీ వ్యవస్థ ఏర్పడిన నుండి గ్రామాలలో ప్రతి ఇంటికి నిత్యావసర సరుకులు పంపిణీ చేస్తూ ప్రతి ఇంటికి ప్రతి మనిషి జీవించడానికి కావలసిన రేషన్ బియ్యాన్ని పంపిణీ చేస్తున్న రేషన్ డీలర్ పరిస్థితి ఆందోళన కరంగా మారింది అని అన్నారు . మన రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రభుత్వ శాఖలలో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగస్తులకు, పర్మినెంట్ చేసినా.ప్రజల ఆకలి తీర్చే డీలర్‌కు మాత్రం కనీస వేతనం కల్పించకుండా వెట్టి చేయించుకుంటున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం మండల ఉపాధ్యక్షులు తడకమల్ల నాగమల్లయ్య, రేషన్‌డీలర్లు గద్దలఉప్పలయ్య, గుండగానివినిత, ఎర్ర పుష్పాంజలి, బొడ్డుయాకలక్ష్మీ, బయ్య రజిత, పొన్నాల దేవకమ్మ, కన్నెబోయిన లింగయ్య, దేవరకొండ మట్టమ్మ, లింగంపల్లి నరేష్, కల్లెట్లపల్లి సూరయ్య, విశాఖ శైలజ, దండలింగారెడ్డి, తాడోజు సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.

కంఠమహేశ్వర ఆలయానికి భూమి పూజ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని నారాయణగూడెం గ్రామంలో సొసైటీ అధ్యక్షుడు మండలి జాన్‌పాషా,గౌడ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కంఠమహేశ్వర సురమాంబ దేవి, వనయల్లమ్మ, వనమైసమ్మ దేవాలయానికి కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి మడ్డి అంజిబాబు శనివారం ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ నిర్వహించి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడకులానికి రక్షకుడిగా కంఠమహేశ్వర స్వామి గుడిని నిర్మిస్తారని, తాటి ఈత వనాన్ని కాపాడుకునేందుకు వనమైసమ్మ, వనయల్లమ్మల దేవాలయాలు నిర్మిస్తారన్నారు.గుడి స్థలం కోసం 2 గుంటల భూమి దాతగా ముందుకొచ్చి ఇచ్చిన నారాయణ మంగారెడ్డి వారి జ్ఞాపకార్థం భార్య పుల్లమ్మకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ మండలి మల్లయ్య, పీఏసీఎస్ చైర్మెన్ నాతాల జానకిరాంరెడ్డి, పెద్దలు నాతాల చిన్న వెంకటరెడ్డి, మండలి పిచ్చయ్య, కల్లు గీత కార్మిక సంఘంమండల అధ్యక్షుడు పొడిశెట్టి సైదులు, జిల్లా కమిటీ సభ్యులు అబ్బగాని కాశయ్య, బోడ సైదులు, మేస్త్రి రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.



వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలే దేశానికి తలమానికం

- జెడ్పీ వైస్‌చైర్మెన్ వెంకటనారాయణగౌడ్

నవతెలంగాణ-ఆత్మకూర్‌ఎస్

వ్యవసాయ రంగంలో సాధించిన విజయాలే దేశానికి తలమానికమయ్యాయని జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణగౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారంమండలకేంద్రంలో రైతు వేదిక వద్ద జరిగిన రైతు దినోత్సవం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.కరువుప్రాంతాలుగా ఉన్న తెలంగాణకు కాలేశ్వరం ప్రాజెక్టును నిర్మించి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారన్నారు. మండలకేంద్రంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లతో ప్రదర్శన నిర్వహించారు. మండలంలోని ఏపూర్,తుమ్మలపెన్‌పహాడ్, పాతర్లపాడు గ్రామాల్లో రైతు దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ఎంపీపీ మర్ల స్వర్ణలత చంద్రారెడ్డి,సింగిల్ విండో చైర్మెన్ కొణతం సత్యనారా యణరెడ్డి,మార్కెట్ వైస్ చైర్మెన్ ముద్దం కృష్ణారెడ్డి, తహసీల్దార్ పుష్ప, ఎంపీడీఓ మల్సూర్, ఏవో దివ్య, సర్పంచులు వీరారెడ్డి, రజిత, ఎంపీటీసీలు వెంకట్‌రెడ్డి, మంజుల, లింగయ్య, శివ కుమార్, బ్రహ్మం పాల్గొన్నారు.

మోతె: రైతు సంక్షమమే తమ ప్రభుత్వధ్యేయమని సిరికొండ పీఏసీఎస్ చైర్మెన్ కొండపల్లి వెంకటరెడ్డి అన్నారు.మండలపరిధిలోని నామవరం రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది దినోత్సవం సర్పంచ్ తండు యాదమ్మ మల్సూరు అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ అధికారి పాండునాయక్, ఎంపీడీఓ వెంకటాచారి, సర్పంచ్ గుండాల గంగులు, ఎంపీటీసీలు పున్నమ్మ, మద్ది మధుసూదన్‌రెడ్డి,సిరికొండ బ్యాంకు డైరెక్టర్ పందిరి వెంకటరెడ్డి,రైతుసంఘం గ్రామకన్వీనర్ జి.సుదర్శన్‌రెడ్డి, ఏఈఓ ప్రియాంక, అంగన్వాడీ సూపర్వైజర్ మంగతాయి ,రాధాకుమారి,గ్రామాల కార్యదర్శులు తండు శ్రవణ్‌కుమార్,స్వప్నిక, కట్ట కృష్ణయ్య పాల్గొన్నారు.

పెన్‌పహాడ్:రైతును రాజుని చేసింది కేసీఆర్ ప్రభుత్వమేనని ఎంపీపీ నెమ్మాది బిక్షంఅన్నారు.మండలం కేంద్రంలోని రైతు వేదికలో రైతుల సహపంక్తి భోజనాలను ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రాంపతి, ఏఓ కృష్ణసందీప్, ఏఈ లింగయ్య డీటీ పద్మ, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ తూముల ఇంద్రసేనారావు, పొదిల నాగార్జున, తదితరులు పాల్గొన్నారు.

చింతలపాలెం: మండలకేంద్రంతో పాటు మండల పరిధిలోని దొండపాడు, చింతిర్యాల గ్రామాలలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలను ఎంపీపీ కొత్తమద్ది వెంకట్‌రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషల్ ఆఫీసర్లు ఎంఏ అజిజూ, నాగేందర్, స్వామి, ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, తహసీల్దార్ వాజిద్ ఆలీ, ఎంపీఓ శ్రీనివాస్, చింతారెడ్డి, జెడ్పీటీసీ చంద్రకళ సైదిరెడ్డి, వైస్‌ఎంపీపీ శ్రీనివాసరావు, ఆయా గ్రామాల సర్పంచులు షేక్ ఆయేషా, అమీర్ సాహెబ్, తిరుపతమ్మ, పద్మ వెంకట రంగారెడ్డి, ఎంపీటీసీలు మహాత్యం, సైదిరెడ్డి, లలితమ్మ సొసైటీ చైర్మెన్లు రంగాచారి, కోటిరెడ్డి, రైతుసంఘం సమన్వయ కమిటీ అధ్యక్షుడు గోవిందరెడ్డి, ఏఈఓలు రియాజూ, సంధ్య, సునీత పాల్గొన్నారు.

చివ్వెంల: రైతు సంక్షేమమే కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ ధరావత్ కుమారిబాబునాయక్ అన్నారు.మండలంలోని చివ్వెంల,వట్టిఖమ్మంపహాడ్, గాయంవారిగూడెం,తిరుమలగిరి గ్రామాలలోని రైతువేదికలో రైతు దినోత్సవ వేడుకలను ఘనం గా నిర్వహించారు. అనంతరం రైతులకు ఘనంగా సన్మానించి రైతులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సీపీఓ వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మెన్ మారినేని సుధీర్‌రావు,సర్పంచులఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ రంగారావు, ఎంపీడీఓ లక్ష్మి,ఏఓ ఆశాకుమారి, ఎంపీవో గోపి, ఎంఈ ఓ గోపాల్‌రావు, మాజీ ఎంపీపీ రౌతునర్సింహారావు, జటంగి వెంకటేశ్వర్లు,సర్పంచులు కంచర్ల నిర్మల గోవిందరెడ్డి, సైదులు,కరుణ, సునీత,భద్రు, భిక్షం, దొంగరి కోటేశ్వరరావు, బికారి, హాముడా,ఏఈఓ సాయి ప్రసాద్, పవన్,వెంకట్‌రెడ్డి, ప్రియాంక, పాల్గొన్నారు.



ఆత్మకూర్‌ఎస్‌లో..

తుంగతుర్తి: దండుగ అనుకున్న వ్యవసాయాన్ని రాష్ట్రంలో పండుగ చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌కే దక్కిందని ఎంపీపీ గుండగాని కవితా రాములు గౌడ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రైతు దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, వైస్‌ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్,ఎంపీడీవో భీమ్‌సింగ్‌నాయక్, డీఈ ప్రభాకర్, మండలవ్యవసాయ శాఖ అధికారి బాలకృష్ణ,డాక్టర్ భయగాని రవిప్రసాద్‌గౌడ్, మాజీ వైస్‌ఎంపీపీ దొంగరి శ్రీనివాస్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు నల్లు రామచంద్రారెడ్డి,సర్పంచులు చందా వెంకన్న,గుగులోత్ వెంకన్న,గుగులోత్ ఈరోజి, అబ్బగాని పద్మ సత్యనారాయణగౌడ్, మామిడి వెంకన్న, ఎంపీటీసీలు కేతిరెడ్డి లతా విజయకుమార్‌రెడ్డి, వీరస్వామి పాల్గొన్నారు.

అర్వపల్లి :రైతును రాజు చేయాలన్నదే కేసీఆర్ ముఖ్య లక్షమని ఎంపీపీ మన్నెరేణుక లక్ష్మీనర్సయ్యయాదవ్, జెడ్పీటీసీ దావుల వీరప్రసాదయాదవ్ అన్నారు.మండలంలోని రామన్నగూడెం, తిమ్మాపురం గ్రామాల్లో రైతు దినోత్సవ వేడుకలను మండల వ్యవసాయ అధికారి శశిధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సభ్యులు గుండగాని సోమేశ్‌గౌడ్, తహసీల్దార్ యాదగిరిరెడ్డి,వైస్‌ఎంపీపీ మరిపెద్ది భవాని శ్రీనివాస్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, రైతు కోఆర్డినేటర్ పంది ఎర్రనర్సయ్య, ఏఈఓలు శోభారాణి. సత్యం,సర్పంచులు పాల్గొన్నారు.

సర్కారుబడుల్లో కార్పొరేట్‌స్థాయి విద్య

నవతెలంగాణ-మునగాల

సర్కారు బడుల్లో కార్పొరేట్ స్థాయి విద్య అందుతుందని,మన ఊరు-మనబడితో పాఠశాలల రూపురేఖలు మారాయని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శనివారం మండలకేంద్రంలోని జిల్లా పరి షత్ హైస్కూల్లో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు ప్రభుత్వం విద్యాభివృద్ధిలో భాగంగా విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యాబోధన, వసతులు కల్పించేందుకు మన ఊరు-మన బడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ప్రతిఒక్కరూ తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్చాలన్నారు.ఉచితంగా ఆంగ్లవిద్యతో పాటు ఉచిత పుస్తకాలు, దుస్తులు ఈ ఏడాది కొత్తగా నోట్‌బుక్స్‌ను కూడా ప్రభుత్వం అందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ఎండి.సలీం షరీఫ్, ప్రధానోపాధ్యాయులు సీతారామరాజు పాల్గొన్నారు.

ఆత్మకూరుఎస్ :ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వం బలోపేతం చేస్తుందని ఎంపీపీ మర్ల స్వర్ణలతచంద్రారెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.ఈనెల 12న పాఠశాలలు పునర్‌ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల చేరికపై విద్యాశాఖ దృష్టి పెట్టిందన్నారు.ఈ మేరకు ఈనెల 3 నుంచి 17వ తేదీ వరకు బడిబాట నిర్వహించి చదువుకు దూరమైన పిల్లలను పాఠశాలల్లో చేర్పించడంతో పాటు విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా అధికారులు చర్యలు చేపట్టనున్నారన్నారు.బడి బాట కార్యక్రమం ద్వారా సాధారణ విద్యార్థులతో పాటు బడి బయట ఉన్న బడిడు పిల్లలు పాఠశాలలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓ ధారాసింగ్, ఎస్ఎంసీ చైర్మెన్ పొన్నం శ్రీనివాస్‌గౌడ్, స్థానిక పాఠశాలయాజమాన్యం,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



మునగాలలో...

నాగారం:ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని వైస్ ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంఈఓ బాలునాయక్, స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ వెంకన్న, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం మల్లయ్య, పాఠశాలల చైర్మెన్ చిప్పలపెల్లి మల్లేష్, ఉపాధ్యాయులు వెంకటమల్లు, వీరేష్ పాల్గొన్నారు.

తుంగతుర్తి: బడీడు పిల్లలు బడిలోని ఉండాలని, ప్రయివేట్ పాఠశాలలు వద్దు..ప్రభుత్వ పాఠశాలలే ముద్దు అని మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య అన్నారు.బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడారు.ఈ మేరకు సమాజం అభివృద్ధి చెందాలంటే 100 శాతం అక్షరాస్యత సాధించాలన్నారు.ప్రభుత్వం ఆంగ్ల విద్యను అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు.ప్రభుత్వపాఠశాలలోనే బోధన బాగుంటుందన్నారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కొండగడుపుల యాకయ్య,ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వెలుగు రమేశ్, ఉపాధ్యాయ బృందం సహదేవ్, రాజన్న, కృష్ణవేణి, రవికుమార్, నవీన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: ప్రభుత్వ పాఠశాలలోనే ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని ఎంపీపీ నెమ్మది భిక్షం అన్నారు.మండల కేంద్రంలో 2023-24 విద్యా సంవత్సరానికి "ఆచార్య కొత్తపల్లి జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నకిరేకంటి రవి, హెచ్‌ఎం వెంకన్న, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం వీరేందర్, సీతారాంపురం ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం సుశీల, పాల్గొన్నారు.అదేవిధంగా లింగాల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో బడిబాట ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములు, ఎస్ఎంసీ చైర్మెన్ రణపంగ నర్సయ్య, ఉపాధ్యాయులు సుదర్శన్, గోవిందు, శ్రీనివాసరెడ్డి, జ్యోతిర్మయి, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : మండలపరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు.మండలపరిధిలోని శ్రీనివాసాపురం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిక్కుళ్ల గోవిందు ప్రారంభించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజుల, రామ్మూర్తి, జానిబేగం, రవికిషోర్, వాస శ్రీను, అంగన్వాడీ టీచర్లు, మంజుల, పార్వతి తదితరులు పాల్గొన్నారు.


ఆలేరులో..

అమ్మవారికి బీర్ల అయిలయ్య ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు బాపన గూడెంలో పెద్దిరాజు పెద్దమ్మ దేవాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసారపు యదగిరిగౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కానుగు బాలరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్: ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ పూజ కార్యక్రమంలో ఆలేరు ఎంపీపీ గంధమల్ల అశోక్ , గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొట్టం విజెందర్ రెడ్డి, వార్డు సభ్యులు గండ్లమలం రాజశేఖర, వర్కింగ్ ప్రెసిడెంట్ సొంటెం మహేష్ , మైనారిటీ అధ్యక్షులు ఎండి ఇమ్రాన్ ఖాన్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బండపల్లి మహేష్, గంధమల్ల నవీన్, ఎం డీ ఉమర్ ,పార్టీ సీనియర్ నాయకులు , చిరబోయిన రమేష్, యాట ఉపేందర్, పోత్రజ్ బలరాం, కాటం రాజు తదితరులు పాల్గొన్నారు.



కొలనుపాకలో దుర్గమ్మ ఉత్సవాలను నిర్వహించిన గ్రామస్తులు

నవతెలంగాణ-ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో శ్రీ కనకదుర్గమ్మ ఆలయ ప్రాంగణంలో దుర్గామాత ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి అశోక్, గ్రామ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో గురువారం రోజు నుండి పెద్దమ్మ తల్లి, ఎల్లమ్మ తల్లి ,ఈరోజు దుర్గామాత పండుగలు, నిర్వహించడం జరిగింది అన్నారు. గ్రామం పాడిపంటలతో కళకళలాడాలని గ్రామ ప్రజలు సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిలకు మొక్కులు చెల్లించుకున్నారని మీడియాకు తెలిపారు. దుర్గమ్మ గుడి నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలని సర్పంచ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో , మాజీ సర్పంచ్ మోత్కూరి ఐలయ్య, అంజయ్య నరసింహులు ,విజేందర్ రెడ్డి , సిద్ధులు, రమేష్, స్వామి, గ్రామ ప్రజలు, తదితరులు, పాల్గొన్నారు.



మహారాష్ట్ర రాజభవన్‌లో అదరగొట్టిన ఒగ్గు కళాకారులు

నవతెలంగాన -ఆలేరురూరల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు భాగంగా మహారాష్ట్ర రాష్ట్ర రాజధాని ముంబై రాజభవన్ లో యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం టంగుటూరు గ్రామానికి చెందిన మల్లికార్జున ఒగ్గు కళా సేవా సమితి ఒగ్గు డోలునాదంతో విన్యాసాలు ప్రదర్శన శనివారం చేశారు. ఒగ్గుడోలు కళాకారుల విన్యాసాలు చూసి ముంబై గవర్నర్ రమేష్ బైస్ వారిని అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో బండి రమేష్, జన్నె రవి, బాలకృష్ణ ,కవిడే మధు ,జూకంటి జగదీష్ ,స్వామి ,మధు, సంపత్, మధు ,మహేందర్, శ్రీనాథ్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

చందుపట్లలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు


చందుపట్లలో...

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు వేడుకల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ రంగ అభివృద్ధి నాడు నేడు ఎలా ఉన్నదో దానికి సంబంధించిన నివేదికను గ్రామ సర్పంచ్ చిన్నం పాండు సభా అధ్యక్ష వహించారు ఈ సభలో వ్యవసాయ ప్రగతి నివేదిక ఏఈఓ డి మౌనిక రైతులకు ఈ సభ ద్వారా తెలియజేశారు చందుపట్ల గ్రామ సర్పంచ్ చిన్నంపాండు మాట్లాడుతూ మిషన్ కాకతీయ వల్ల భూగర్భ జలాలు పెరిగినాయని పేర్కొన్నారు రైతులు రుణాలు రైతులు పండించిన ధాన్యం రైతు బీమా రైతుల బందు రైతులకు ఎన్నో రకాలుగా ఉపయోగపడేదని అన్నారు. రైతు వర్తమాన కాలంలో రైతే రాజుగా మారింది ఎంపీటీసీ బొక్క కొండల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయ రంగానికి 24 గంటలు ఉచిత విద్యుత్ ఇవ్వడం వల్ల వ్యవసాయ దిగుబడి పెరిగిందని వారన్నారు మాజీ పిఎసిఎ చైర్మన్ బల్బురి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం వలన ఆదాయం రైతులకు ఆదాయం పెరిగిందన్నారు. రైతు వేదికలకు హెల్త్ ప్రథమ చికిత్స డాక్టర్లు రైతులకు వైద్యసేవలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి డాక్టర్ తులసి ఎం పి హెచ్ డబ్ల్యు ఆర్ సునీత కే సంధ్యారాణి మంగమ్మ భాగ్యమ్మ , ఏఈఓ డి మౌనిక జిల్లా కోఆర్డినేటర్ చిలువేరు ఏసు కోఆర్డినేటర్ సిద్ధారెడ్డి కృష్ణారెడ్డి, సిల్వర్ ఎల్లయ్య నోముల కృష్ణారెడ్డి గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.రాష్ట్ర అవతరణ దశబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం రాయగిరి క్లస్టర్ పరిధిలో ని (బస్వాపురం ముతిరెడ్డి గూడెం గంగసానిపల్లి వడయిగుడెం జమ్మాపూరు) రైతువేదిక వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్ హాజరై



మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రైతులకు అందిస్తున్న రైతు బంధు, రైతు బీమా, ఉచిత 24 గంటల విద్యుత్, పంట రుణాలు, రైతు వేదికలు వద్ద కొనుగోలు కేంద్రాలు, అకాల వర్షాలకు పంట నష్ట పోయిన రైతులకు రూ.10వేల అందుతున్న విషయం గురించి మొదలగు ప్రభుత్వ పతకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ చింతల కిష్టయ్య, ఎంపీటీసీ రాంపల్లీ కృష్ణ సర్పంచులు కస్తూరి మంజుల శ్రీశైలం రాంపల్లి నగేష్ . ఉంసీడీఎ నరేందర్ రెడ్డి , ఏఈఓ వెంకటేశం, గ్రామ పంచాయతీ కార్య దర్శులు, ఏ ఎన్ ఎం లు ఆశ వర్కర్లు రైతులు, మహిళలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.



ప్రత్యేక పూజలు నిర్వహించిన హరిశంకర్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరు రూరల్

ఆలేరు మండలం, కొలనుపాక గ్రామంలో దుర్గమ్మ పండుగ మహత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్ని ప్రత్యేక పూజలు చేసిన బి.జె.పి రాష్ట్ర నాయకులు శ్రీ సుదగాని హరిశంకర్ గౌడ్ .ఈ కార్యక్రమంలో బి.జె.పి రాష్ట్ర నాయకులు శ్రీ పడాల శ్రీనివాస్ , స్థానిక సర్పంచ్ అరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి ,సీనీయర్ నాయకులు మామిడాల నర్సింహ్మలు , మహిళ మెర్చా నాయకురాలు కుమ్మరిండ్ల లక్ష్మీ , నాయకులు తెరాల శంకర్ , మిట్టపల్లి సతీష్ ,శ్రీ వాసం కిషోర్ , గడ్డం సందీప్ గౌడ్, చొప్పరి శేఖర్ , కుమ్మరిండ్ల నరేందర్ పాల్గొన్నారు.

గోకారంలో బొడ్రాయి పండుగ

నవతెలంగాణ-వలిగొండ రూరల్

వలిగొండ మండల పరిధిలోని గోకారం గ్రామంలో శనివారం నాడు నాభి శిల(బొడ్రాయి) పండగను సర్పంచ్ తుర్కపల్లి మాధవి సురేందర్, ఎంపీపీ నూతి రమేష్ రాజ్ పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు మద్దెల రాజయ్య, గుండు దానయ్య, సిర్పంగి శ్రీరాములు, సభ్యులు కవిడే సురేష్ ,దేశపాక బాబు పాశ మల్ల శేఖర్, శనిగారపు యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.



ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రాజపేట

మండల కేంద్రానికి చెందిన రాంగళ్ళ చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. కుటుంబానికి గొంగిడి ఫౌండేషన్ ద్వారా రూ.5వేల ఆర్థిక సహాయం శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు ఆడెపు శ్రీశైలం, కాకల ఉపేందర్, రేగి సిద్ధులు, బెడిదే వీరేశం జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అందజేత

నవతెలంగాణ-మోటకొండూర్



మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన వడ్డేబోయిన పద్మ భిక్షపతికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. లక్ష చెక్కును శనివారం ఎమ్మెల్యే ప్రభుత్వవిప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పల్లా వెంకట్ రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ ,భూమండ్ల ఐలయ్య,ఎంపీటీసీ అంజిరెడ్డి,కో ఆప్షన్ సభ్యులు ఎం డి బురాన్, సిరబోయిన నర్సింగ్ యాదవ్,సింగిరెడ్డి నర్సిరెడ్డి, ఇరగని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీలో క్షయవ్యాధిపై అవగాహనా శిబిరం

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండలంలోని ఏజీఐ గ్లాస్ ఫ్యాక్టరీలో శనివారం బొల్లెపల్లి వైద్యాధికారి డాక్టర్ యామిని నేతృత్వంలోని జాతీయ క్షయ వ్యాధి అవగాహన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీబీ వ్యాధి నివారణ సాధ్యమని అనుమానితులందరూ వెంటనే పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆక్యుపేషనల్ హెల్త్ పోస్ట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవీంద్రనాథ్, సూపర్వైజర్ ప్రఫుల్ల దేవి, సురేష్ టీబీ హెల్త్ విజిటర్ గిరిబాబు,రాజు పాల్గొన్నారు.

టెన్నిస్‌బాల్, క్రికెట్‌పై ఆసక్తి కనబరుస్తున్న యువత

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం ఆవరణలో గత వారం రోజులుగా, మహేంద్ర యువసేన, జిఎంఆర్ , ఆలేరు కప్ రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు జరుగుతుండగా వివిధ ప్రాంతాల నుండి , రాష్ట్రస్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలకిఆదరణ లభిస్తుంది. ఎండలు మండుతున్న నేపథ్యంలో సైతం యువత క్రికెట్ క్రీడపై ఆసక్తి కనబరుస్తున్నారు. వ్యయ ప్రయాసల కూర్చి మరి క్రికెట్ క్రీడలో పాల్గొంటూ క్రికెట్ పై ఉన్న తమ అభిమానాన్ని, అసక్తిని కనపరుచుతున్నారు. 7వ రోజున క్రీడలు హోరాహోరీగా కొనసాగాయి. ఈ పోటీలను క్రికెట్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్కంఠగా వీక్షిస్తున్నారు.

చిట్యాల జెడ్పీహెచ్‌ఎస్‌లో 'బడిబాట'

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతాన్ని పెంచే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బడిబాట కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు శనివారం చిట్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి ఆధ్వర్యంలో పట్టణంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా చిట్యాల మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది కలిసి పట్టణంలోని ఇంటింటికి వెళ్లి విద్యార్థులను, వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను ప్రైవేటు పాఠశాలల్లో కాకుండా ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా ప్రోత్సహించడంతోపాటుగా, విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వంవారిచే సమకూరే ప్రయోజనాలను వివరించి ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసే విధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోగికార్ మాధవి ప్రత్యేక ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ కార్యక్రమం నిర్వహించారు.

దామరచర్ల : ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య లభిస్తుందని, ప్రభుత్వం అన్ని మౌలిక సదుపాయాలతో పాఠశాలలో విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందిస్తున్నారని పేర్కొంటూ బడిబాట కార్యక్రమాన్ని దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో శనివారం చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వీర్లపాలెం హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు నీలం సత్యనారాయణ ఉపాధ్యాయులు శాంత కుమారి, కనకమహాలక్ష్మి, సునీత, పాషా, మోహన్, నెహ్రూ, మాధవి తోబాటు వీర్లపాలెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శంకర్ నాయక్, ఉపాధ్యాయులు నసీమున్నిసా బేగం, హరిత పాల్గొన్నారు.

వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

ఎమ్మెల్సీ ఎంసీ.కోటిరెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేసిందని ఎమ్మెల్సీ ఎంసీ. కోటిరెడ్డి అన్నారు .శనివారం మండల కేంద్రంలోని రైతు వేదిక నందు దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరైన స్థానిక ప్రజాప్రతినిధులు, నేతలు, అధికారులతో కలిసి రైతు దినోత్సవాలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ దిలీప్‌రెడ్డి, ఎమ్మార్వో పాండునాయక్, ఎంపిడిఓ అస్గర్‌అలి, వ్యవసాయ అదికారి జానకి రాములు, ఏపిఎం లక్ష్మీ నారాయణ, స్థానిక సర్పంచ్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి, మండల రైతు సమితి కోఆర్డినేటర్ శాగం రాఘవరెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు పుట్లూరి రాజశేఖర్‌రెడ్డి, కెతావత్ బిక్షానాయక్, క్లస్టర్ సంబంధించిన సర్పంచులు ఎంపీటీసీలు, రైతుబంధు సమితి కోఆర్డినేటర్లు, మహిళలు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


కొండమల్లేపల్లి

దేవరకొండ : ప్రభుత్వం తాగు, సాగు నీరుకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. శనివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు శనివారం రైతు దినోత్సవం సందర్భంగా పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ నుంచి కొండబిమనపల్లి రైతు వేదిక వరకు ఎడ్ల బండ్లు, ట్రాక్టర్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మారుపాకుల అరుణసురేష్ గౌడ్, అదనపు కలెక్టర్ భాస్కర్‌రావు, ఆర్డిఓ గోపి రామ్, డీఎస్పీ ఎం. నాగేశ్వరరావు, చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడ టీవీఎన్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షులు నేనావత్ శ్రీనునాయక్, ఏడీఏ వీరప్ప, ఎంపీడీఓ శర్మ, స్థానిక సర్పంచ్ మునికుంట్ల విద్యావతి వెంకట్‌రెడ్డి, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ, పొన్నబోయిన సైదులు, ముడవత్ జయప్రకాష్ నారాయణ, మహమ్మద్ రైస్, తదితరులు పాల్గొన్నారు.

చందంపేట : దేశంలో రైతు బంధు, రైతు భీమా ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని దేవరకొండ శాసన సభ్యులు, బీఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం చందంపేట మండల కేంద్రంలో రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం అధ్యక్షుడు దొందేటి మల్లారెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు బోయపల్లి శ్రీనివాస్‌గౌడ్, స్థానిక సర్పంచ్ గోసుల కవితఅనంతగిరి, ఏడీఏ వీరప్ప, ఎంపీడీఓ రాములునాయక్, వీర రెడ్డి, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లి : రైతు బీమా, రైతు బంధు దేశానికి ఆదర్శం అని నల్లగొండ జిల్లా మహిళా శిశు సంక్షేమశాఖ స్టాండింగ్ కమిటీ చైర్మెన్ చింతపల్లి జడ్పీటీసీ కంకణాల ప్రవీణ వెంకట్‌రెడ్డి అన్నారు. చింతపల్లి మండలం కుర్మేడు, చింతపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రెండవ రోజు తెలంగాణ రైతు దినోత్సవాన్ని ఎడ్ల బండ్లతో ట్రాక్టర్ల ర్యాలీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి వింజమూరి రవి, స్థానిక సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్ర ప్రసాద్, ఎంపీటీసీ ఎల్లంకి వరలక్ష్మి అశోక్, కుంభం శ్వేత శ్రీశైలంగౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ అండేకార్ అశోక్, సర్పంచ్లు కేశగోని రవీందర్, కేతావత్ బంగారి జగన్‌నాయక్, మైనారిటీ అధ్యక్షులు చాంద్ పాషా, బీఆర్ఎస్ నాయకులు రాటకొండ నరేంద్ర ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


నాంపల్లి

నాంపల్లి : తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం నాంపల్లి మండలంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఏడు వ్యవసాయ క్లస్టర్ల పరిధిలోని రైతు వేదికలలో రైతు దినోత్సవ వేడుకలను జిల్లా వ్యవసాయ సాంకేతిక అధికారి విజయలక్ష్మి పర్యవేక్షణలో విజయవంతంగా జరిపారు. నాంపల్లి, గట్ల మల్లేపల్లి, రేవల్లి, ముష్టిపల్లి(సుంకిశాల), పసునూరు, టీపీ గౌరారం, దామెర రెవిన్యూ గ్రామాల గ్రామాల రైతులు పెద్ద ఎత్తున ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో డప్పు చప్పులతో కోలాటాలతో ఒక పండుగ వాతావరణంలో ఆయా గ్రామాల పరిధిలోని రైతు వేదికలకు ర్యాలీగా చేరుకొని ప్రజా ప్రతినిధులు, అధికారులతో రైతులతో పెద్ద ఎత్తున సమావేశాలు నిర్వహించి వ్యవసాయ దినోత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమాలలో నాంపల్లి జెడ్పిటిసి ఎలుగోటి వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ డైరెక్టర్ కుంభం కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు మెగావత్ నీల రవి నాయక్, జల్లాల యాదమ్మ సైదులు, నాగులవంచ శ్రీలత, తుమ్మలపల్లి హర్షిత గోపాల్‌రెడ్డి, కోరే హేమలత యాదయ్య, చెన్నయ్య, నారాయణ, భాషిపాక రాములు, రేవల్లి సుధాకర్, తహసిల్దార్ అంబటి ఆంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే.శేషుకుమార్, మండల వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, కవిత, నవీన్, సాయికుమార్, విజయ, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఆరోగ్యశాఖ, అంగన్వాడీ, రెవిన్యూ, ఉపాధి హామీ, ఐకెపి, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


చింతపల్లి

మర్రిగూడ : మర్రిగూడ మండలంలోని తమ్మడపల్లి, యరగండ్లపల్లి, మర్రిగూడ, దామెర భీమనపల్లి, లెంకలపల్లి, కుదభక్షపల్లి, అంతంపేట గ్రామాలలో తెలంగాణ అవతరణ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలు డప్పు దరువులతో, ఎడ్లబండ్లను అందంగా అలంకరించుకోని ర్యాలీగా బయలుదేరి ఘనంగా నిర్వహించారు. గ్రామాలలోని రైతు వేదిక భవనాలను మామిడి తోరణాలతో, రంగురంగుల పువ్వులతో, సీరియల్ బల్బులతో అందంగా అలంకరించారు. మర్రిగూడ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల రైతు బంధు సమితి కన్వీనర్ బచ్చు రామకృష్ణ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ మెండు మోహన్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ చైర్మెన్ దంటు జగదీశ్వర్, వైస్ ఎంపీపీ కట్కూరి వెంకటేశం, ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, ఎంపీడీవో జే.వెంకటేశ్వరరావు, డిప్యూటీ ఎమ్మార్వో తారకరామన్, ఏపీఎం సంకు హరి, ఏపీఓ వెంకటేశం, ఏవో ఆవుల స్పందన, పిఏసిఎస్ చైర్మన్ పందుల యాదయ్యగౌడ్, రైతు సంఘం డైరెక్టర్లు, పలు గ్రామాల ఏఈఓలు, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కార్యాలయ సిబ్బంది, రైతులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలను మండలంలో శనివారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వేములపల్లి ,శెట్టిపాలెం, రావులపెంట గ్రామాల్లోని రైతు వేదిక భవనాల్లో రైతు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కోలాటాలతో ట్రాక్టర్ల ర్యాలీ నిర్వహించారు .మండల కేంద్రంలో ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఊరేగింపుగా ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో రైతులు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. పలువురు ప్రజాప్రతినిధులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పుట్టల సునీత కృపయ్య, జడ్పిటిసి ఇరుగు మంగమ్మ వెంకటయ్య, వైస్ ఎంపీపీ పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డి, సర్పంచులు చిర్ర మల్లయ్య యాదవ్, మజ్జిగపు పద్మ సుధాకర్ రెడ్డి, దొంతి రెడ్డి వెంకట్ రెడ్డి ,ఏఓ రుషేంద్రమణి, తాసిల్దార్ వెంకటేశం, ఎండిఓ దేవిక, ఏఈవోలు నితీన్, సంతోష్, పిఏసిఎస్ చైర్మన్ జయ రాములు గౌడ్, శేఖర్, పిఎసిఎస్ అధికారులు రవీందర్రావు, రాంబాయి, నాగవల్లి శంకర్, శంకర్ రెడ్డి, శేఖర్ రెడ్డి, మునీశ్వర్, పంచాయతీ కార్యదర్శులు శ్రవణ్ కుమార్, నాగరాజు, దివ్య తదితరులు పాల్గొన్నారు.

అడవిదేవులపల్లి : అడవిదేవులపల్లి మండలం పరిధిలోని అడవిదేవులపల్లి, ములక చర్ల గ్రామ రైతు వేదికలో శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలను సారం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ రైతు దినోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ బాలాజీ నాయక్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సేవ్య నాయక్, మండల రైతు సమన్వయ అధ్యక్షుడు సూర్య నాయక్, గ్రామ సర్పంచులు ,ఎంపీటీసీలు ఉప సర్పంచ్లు, మండల వ్యవసాయ అధికారి అర్చన, ఏఈఓ లు నరేష్, మహేష్ మరియు మండల రైతులు, రైతు నాయకులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌తోనే రైతులు అభివృద్ధి చెందుతున్నారని కొండమల్లేపల్లి రైతుబంధు అధ్యక్షులు కేసాని లింగారెడ్డి అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ది రైతు దినోత్సవ వేడుకల సందర్భంగా పట్టణంలోని ఉన్నటువంటి రైతు వేదిక వద్ద ఘనంగా రైతు దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్, తాసిల్దార్ ఎం మహేందర్ రెడ్డి, ఎంపీడీవో బాల్రాజ్ రెడ్డి, ఏపీవో రామచంద్రం, వ్యవసాయ అధికారి వెంకన్న ,ఆయా గ్రామాల సర్పంచులు గుండెబోయిన లింగం యాదవ్, రమేష్ నాయక్, ఏఈఓ సురేష్ ,అనంతలక్ష్మి, సర్దార్, వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

డిండి : అకాల వర్షానికి పంట నష్టం జరిగిన రైతులను ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని ప్రతాప్ నగర్ సర్పంచ్ రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జరుప లక్ష్మీ తిరుపతినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డిండి మండలం ప్రతాప్ నగర్‌లో శుక్రవారం అకాల వర్షం వల్ల వరి పంట నష్టం జరగటంతో వరి పొలాలను ఏఈఓ వనజతో కలిసి ఆమె శనివారం సందర్శించారు. పంట పొలాలను పరిశీలించి రైతులకు జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకున్నారు. వడగండ్ల వాన వల్ల రైతులకు పంట నష్టం జరిగి గుండెలు బాదుకుంటూన్నారని, కావున రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నష్టపోయిన రైతులను వెంటనే వారిని ఆర్థికంగా ఆదుకోవాలని ప్రభుత్వానికి అమె డిమాండ్ చేశారు.

బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రతాప్ నగర్ గ్రామ సర్పంచ్

శనివారం ప్రతాప్ నగర్ గ్రామ పంచాయతీ ప్రాథమిక పాఠశాల సిబ్బందితో కలిసి గ్రామ సర్పంచ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జరుపుల లక్ష్మీ-తిరుపతి బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్ అనసూయ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పవన్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాల ప్రవేశాల్లో ఎంపీపీఎస్ విద్యార్థుల సత్తా

డిండి : గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షలు డిండి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఏప్రిల్ 23వ తేదీన నిర్వహించిన గురుకుల పాఠశాల ఐదవ తరగతి పరీక్షల్లో డిండి మండల ప్రజా పరిషత్ పాఠశాల విద్యార్థులు 10 మంది ప్రవేశపరీక్షల్లో అర్హత సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లింగగిరి సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. తరగతి పరీక్షల్లో 40 మందికి 25 మంది విద్యార్థులు ఉత్తీర్ణులైనట్లు తెలిపారు. 5వ తరగతిలో ఆర్కపల్లి అన్విత, సోఫియానాజ్, గాయత్రి, కే. సాయినందిత, బి.సాయినాథ్, కె. బావనందన, ఏ. భాగ్యలక్ష్మి, ఎం. కృష్ణతేజ, ఎం. సింధు, ఆర్. దమయంతి, ఆరో తరగతిలో వి. భవ్యశ్రీ, ఆర్. శ్రవణ్ కుమార్, భాగ్యలక్ష్మి, పరమేశ్వర్, డి. పల్లవి, ఏ. ఐశ్వర్య, జి. అంజి, పి. స్వాతి, పి. వైష్ణవి, ఆర్. శరత్, జి. జోష్న, ఏ. మాల్యా హర్ష, మీనాక్షి, కావేరి, శ్రీధర్, అర్చన, కొమ్ము సంగీత, యుగేందర్, దేవేందర్, ప్రకాష్, చరణ్, విజేందర్, దివ్యశ్రీ, విష్ణువర్ధన్ లు సీట్లు సాధించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్. సత్యనారాయణ, ఉధ్యాయులు ఫరంగి,.జి. రామారావు, భద్రావతి, హేమలత, సారిక, ఉమాదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించారు.

కాంగ్రెస్ మండల అధ్యక్షుడి ఎన్నిక పట్ల అసంతృప్తి

నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముద్దం నరసింహగౌడ్ ఎన్నిక పట్ల పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు, డీసీసీ ఉపాధ్యక్షులు విజయరామారావు అన్నారు. శనివారం మర్రిగూడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శంకర్ నాయక్ మండలానికి సంబంధించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలతో ఎలాంటి సంప్రదింపులు జరపకుండా ఏకపక్షంగా ముద్దం నరసింహగౌడ్‌ను మండల అధ్యక్షుడుగా ఎన్నుకున్నారని, అది సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి, అభిప్రాయాలు తెలుసుకొని మండలంలోని కాంగ్రెస్ పార్టీలో అనుభవజ్ఞులైన, ప్రజాదారణ ఉన్న నాయకున్ని మండల అధ్యక్షులుగా ఎన్నుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో మండల నాయకులు జగన్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్‌రెడ్డి, భీమగోని యాదయ్య, పోలే జంగయ్య, జిల్లా శేఖర్, బండి హనుమంతు, కొండూరు జంగయ్య, ఇడగోని కృష్ణయ్య, సంపత్, ఇడగోని వెంకటేష్‌యాదవ్, విష్ణువర్ధన్‌రెడ్డి, శంకర్, శ్రీను నాయక్, కొట్టం శ్రీనివాస్, యాసిన్, జగాల్ రెడ్డి, చిలుకూరి యాదయ్య, జిల్లా శివ, తదితరులు పాల్గొన్నారు.

ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ ఏర్పాటు నాటి నుండి నేటి వరకు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకుంటూ నియంతృత్వ పోకడలతో పరిపాలన సాగిస్తున్నారని, ఏం సాధించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారని బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి పేర్కొన్నారు. శనివారం నకిరేకల్ పట్టణంలో నల్ల బ్యాడ్జీలు ధరించి బెలూన్స్ ఎగరవేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో పేదలకు సంక్షేమ పథకాలు అందడం లేదన్నారు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చి నేడు మరిచిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ అధికారులకు వచ్చిన తొమ్మిదేళ్లలో ఏం అభివృద్ధి సాధించారని దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నారో చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గద్దపాటి రమేష్, నియోజకవర్గ కార్యదర్శి చందుపట్ల శృతి, నాయకులు మేడి సంతోష్, చెరుకుపల్లి శాంతికుమార్, గ్యార శేఖర్, ఎడ్ల విజయ్ , చింతపల్లి శ్రవణ్, మునుగోటి సత్తయ్య, పాల మహేష్, బెల్లి మల్లయ్య పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన శనివారం జాతీయ రహదారి 65 చోటుచేసుకుంది. స్థానిక ఎస్సై సైదా బాబు తెలిపిన వివరాల ప్రకారం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కోనసీమ జిల్లా కు చెందిన మరెడ్డి రాజే ష్,,గీగల సాయిరామ్,ఈల వర ప్రసాద్ శుక్రవారం రాత్రి హైదరాబాదు నుండి బయలుదేరి సొంత గ్రామానికి ఆటోలు వెళ్తుండగా నార్కట్‌పల్లి గ్రామ శివారులోకి చేరుకోగానే శనివారం తెల్లవారుజామున టైర్ పగిలి ఆటో కొట్టింది బోల్తా కొట్టింది దీంతో ఆటో నడుపుతున్న గీగల సాయిరాం (22) ఆటోలో కూర్చున్న మా రెడ్డి రాజేష్(22) అక్కడికక్కడే మృతిచెందగా ఆటో పై కూర్చున్న ఈల వర ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మరెడ్డి అప్పారావు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.